విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శనివారం 21 జూన్ 2025 8 పేజీలు

ప్రజా సమస్యలపై స్పందించడంలో ప్రభుత్వాలు విఫలం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర - తుళ్లూరు : ప్రజా సమస్యలపై స్పందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమౌతున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ అన్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం బోరుపాలెం గ్రామంలోని శానం సుజాత ఇంటి వద్ద శుక్రవారం సీపీఐ గ్రామ శాఖ మహాసభ జరిగింది. జెండా వందనం చేసిన తర్వాత కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళా సమాఖ్య నాయకురాలు తోకల అనురాధ అధ్యక్షతన సభ నిర్వహించగా, ముఖ్యఅతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ల శివ శంకర్రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఇప్పటి పాలక శక్తులన్నీ నరేంద్ర మోదీకి అనుకూలంగానే పనిచేస్తున్నాయని అన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, జగన్ మౌనంగా మద్దతు ఇవ్వడమే కాదు... ప్రజా సమస్యలపై స్పందించడంలో విఫలమవుతున్నాయని అన్నారు. ఇల్లు లేని వారికి మూడు సెంట్లు స్థలం, రూ.5 లక్షల గృహనిర్మాణ సాయం ఇచ్చే వాగ్దానాన్ని చంద్రబాబు మరిచిపోవడం గమనార్హ మని అన్నారు. ఈ పరిస్థితుల్లో కమ్యూనిస్టు పార్టీ ప్రజల హక్కుల కోసం పోరాడే ఏకైక శక్తిగా నిలుస్తోందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గుర్రంకొండ సత్యానందం, దేవునిదయ, షేక్ నాగుల్ మీరా వలి, బెజవాడ యాకోబు, కుర్ర అనిల్ కుమార్, శానం సుజాత, రేపుడి శ్రీనివాసరావు తదిత రులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. తోకల జయమ్మను శాఖ కార్యదర్శిగా, షేక్ మస్తాన్ వలిని సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా తోకల అనురాధ, పాశం సుబ్బారావు, శానం సుజాత ఎంపికయ్యారు. యువతను చైతన్యవంతం చేసి, గ్రామ సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాలని సభలో నాయకులు పిలుపునిచ్చారు.

10 గంటల పని దినాలు

ప్రతిపాదనను రద్దు చేయాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు

విశాలాంధ్ర - నరసరావుపేట : కార్మికులకు 10 గంటల పని దినాలను అమలు చేయాలని రాష్ట్ర క్యాబినెట్ ప్రతిపాదనను వెంటనే ఉప సంహరించుకోవాలని ఏఐటీయూసీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు అన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాల్ని విడనాడాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నరసరావుపేట బస్టాండ్ సెంటర్ వద్ద నిరసన శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా

- మిగతా 2 లో

యోగాంధ్ర కాదు...ఉద్యోగాంధ్ర కావాలి

- నిరుద్యోగ భృతి ఇవ్వకుంటే ప్రత్యక్ష ఆందోళన తప్పదు
- ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ వలి

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు కావాల్సింది యోగాంధ్ర కాదని... ఉద్యోగాంధ్ర అంటూ ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ వలి అన్నారు. కూటమి ప్రభు త్వం ఎన్నికల ప్రచారంలో భాగంగా నిరుద్యోగులకు ప్రతి నెల రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామంటూ హామీ ఇచ్చిందని, నేటికి ఆ హామీ ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గుంటూరు సీపీఐ కార్యాలయం నుంచి భగత్ సింగ్ విగ్ర హం వరకు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వలి మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఓట్లతో అధికారం చేజిక్కించుకున్న కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల ఆశల మీద నీళ్లు చల్లిం దని, నిరుద్యోగ భృతి హామీ నెరవేర్చకుండా మాయ చేసిం దని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభు త్వం ఏర్పడి సంవత్సర కాలం అయిన నేపథ్యంలో సంభ రాలు చేసుకుంటున్న కూటమి ప్రభుత్వం, ఈ కాలంలో ఏమి సాధించారో చెప్పి సంభరాలు చేసుకోవాలని సూచిం చారు. కనీసం నిరుద్యోగుల ఊసే ప్రభుత్వం ఎత్తలేదని విమర్శించారు. రాష్ట్రంలో 18 నుంచి 50 సంవత్సరాల మధ్య వయసు వారిలో ఏ ఉపాధి లేనివారు 1.56 కోట్ల మంది ఉన్నట్లు ప్రభుత్వ గణాంకాలు తెలియజేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంతమంది నిరుద్యోగులు ఉన్న రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిం చవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని అన్నారు. మరో ప్రక్క రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో

- మిగతా 2 లో

రేషన్ పంపిణీ విజయవంతం

- 15 రోజుల్లో 89.64శాతం రేషన్ పంపిణీ
- 25 నుంచి 30 తేదీలోపు వృద్ధులకు, దివ్యాంగులకు సరుకులు అందజేయాలి
- మంత్రి నాదెండ్ల మనోహర్

విశాలాంధ్ర - విజయవాడ : ఈ నెల 1వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన దుకాణాల వద్ద రేషన్ పంపిణీ విజయవంతమైందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండల్ల మనోహర్ ప్రకటించారు. విజయవాడలోని పౌరసరఫరాలశాఖ కార్యాలయంలో శుక్రవారం చౌకధర దుకాణదారుల ప్రతినిధులు, అధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ పంపిణీ మొదటి 15 రోజుల్లోనే 89.64శాతం పూర్తి కావడం ప్రజా పంపిణీ చరిత్రలో ఓ గొప్ప మైలురాయిగా నిలిచిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 29,796 చౌక ధరల దుకాణాల ద్వారా 1,46,21,232 మంది రేషన్ కార్డు దారులకు సరుకుల పంపిణీ ప్రారంభమై, ఇప్పటివరకు 1,30,94,539 మందికి రేషన్ సరుకులు అందజేసినట్లు తెలిపారు. రేషన్ సంస్కరణల్లో భాగంగా ప్రతినెల 26వ తేదీ నుంచి 30 తేదీ లోపు వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు అందజేయాలని ఆదేశించారు. 65 ఏళ్లకు పైబడిన వృద్ధులు, దివ్యాంగులు కోసం ప్రత్యేకంగా ఇంటి వద్దకే సరుకులు అందించే సేవను అందుబాటులోకి తీసుకురావడమైందని, ఇప్పటి వరకు 13,14,140 మందికి ఈ విధంగా పంపిణీ చేశామని తెలిపారు. ఇది 83శాతం విజయవంతంగా అందజేశారు. గిరిజన, ఏజెన్సీ ప్రాంతాలు, కొండలపైన, రేషన్ షాప్‌కు దూరంలో ఉన్న ప్రజలకు సరుకులు అందించే

- మిగతా 2 లో

నిరుద్యోగ భృతి ఇంకేప్పడో...!

- యువతకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి
- ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్రబాబు.

విశాలాంధ్ర - విజయవాడ : ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ ప్రకారం రూ3వేలు ఆంక్షలు లేని నిరుద్యోగ భృతి ఇవ్వాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్రబాబు డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలు నిలబెట్టుకోవాలని, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, ఉద్యోగం, ఉపాధి కల్పించాలని కోరారు. శుక్రవారం విజయవాడ దాసరి భవన్‌లో ఎన్టీఆర్ జిల్లా ఆఫీస్ బేరెర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరుచూరి మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం ఇతర దేశాలు, ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా ఇంటి దగ్గరే పని చేసుకుని లక్షలు సంపాదించేలా చేస్తానని, ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తానన్నారని, అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం గడుస్తుందని నాలుగు లక్షల ఉద్యోగాలు ఎటుపోయాయో చెప్పాలన్నారు, ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేస్తానని నిరుద్యోగ యువతను నమ్మించి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని ముసలి కన్నీరుకారుస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఉద్యోగం, ఉపాధి అవకాశాల కల్పన కోసం ఏఐవైఎఫ్ దశలవారీగా ఆందోళన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో ఐటీ పరిశ్రమలు పెడతాను ఇండస్ట్రియల్ కారిడార్లు ఏర్పాటు చేస్తానని ప్రకటనలే తప్ప ఏ జిల్లాలో కూడా ఏర్పాటు చేయలేదన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న పరిస్థితులు ఉద్యోగ కల్పన చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, తెలియజేస్తూ యువతుల్లోకి ఏఐవైఎఫ్ విస్తృతంగా వెళ్తుందన్నారు. రాష్ట్ర

- మిగతా 2 లో

విశాలాంధ్ర
శనివారం 21 జూన్, 2025

ఉద్యోగాంధ్ర కావాలి

(మొదటిపేజీ తరువాయి)

లక్షలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని లేనిపక్షంలో నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనకు పిలుపునిస్తామని హెచ్చరించారు. జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా 2025 ఫిబ్రవరి నెలలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ద్వారా నిర్వహించిన స్కిల్ సెన్సెక్స్ సర్వే 26 జిల్లాలో 2.67 కోట్ల మంది దగ్గర వివరాలు సేకరించగా ఉపాధి లేని వారి సంఖ్య కోటిన్నర పైనే ఉందని, గుంటూరు జిల్లాలో 5,86,100 ఖాళీగా ఉన్నారని ప్రభుత్వ గణంకాలు తెలియజేస్తున్నాయి. నిరుద్యోగ యువతకు వివిధ రంగాల్లో నైపుణ్యం కలిగించేలా శిక్షణ ఇచ్చి 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రకటనలే తప్ప సంవత్సర కాలంలో నిరుద్యోగ యువతకు ఒరిగిందేమి లేదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఎప్పుడు ఇస్తారో తెలియక నిరుద్యోగులు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారని, తక్షణమే ప్రభుత్వం పోస్టులను భర్తీ చేసేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి చల్లా మరియదాసు, అరుణ్, రెహ్మాన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యశ్వంత్, శివ, బన్ని, అమర్నాథ్ పాల్గొన్నారు.

విజయవంతం

(మొదటిపేజీ తరువాయి)

విషయంలో డీలర్లు చొరవ చూపాలని అందుకు క్యాలెండర్ ను ప్రదర్శించారు. సుదీర్ఘమైన ప్రణాళికతో కూటమి ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వం సహాయంతో కూటమి ప్రభుత్వం డీలర్ ఆదాయం పెంచేందుకు కసరత్తు జరుగుతుందన్నారు. ప్రతి డీలరు తమ షాపును శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా షాపు బయట స్టాక్ బోర్డ్ మరియు ఫీడ్ బ్యాక్ కోసం క్యూఆర్ కోడ్ తో కూడిన పోస్టర్ ను విధిగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు, ఉదయం 8 గంటల నుంచి 12 వరకు, అలాగే సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ పంపిణీ జరుగుతుందన్నారు. 'సరఫరా వ్యవస్థలో పొరపాట్లకు తావు లేకుండా, సేవా దృక్పథంతో డీలర్లు పనిచేయాలి. ప్రభుత్వం పారదర్శకత, బాధ్యత, ప్రజల సౌకర్యానికి కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.

ఇంకెప్పడో

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం అధికారికంగా ఫిబ్రవరి నెలలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ద్వారా నిర్వహించిన 'స్కిల్ సెన్సెక్స్ సర్వే' 26 జిల్లాల్లో 2.67 కోట్ల మంది దగ్గర వివరాలను సేకరించగా ఉపాధి లేని వారి సంఖ్య కోటిన్నర పైనే ఉందని, రాష్ట్రంలో 18 నుండి 50సం.ఎల మధ్య వయస్సు వారిలో ఏ ఉపాధి లేనివారు ఒక కోటి 56లక్షల మంది ఉన్నారని ప్రభుత్వగణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. వీరిలో 52.69 లక్షల మంది ఏదో ఒక పని చేస్తున్నట్లు తెలపగా 52.74 లక్షలమంది ఏ పనైనా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలలో సుమారు 3.20 లక్షల ఖాళీలు ఉన్నట్లు లెక్కలు చెబుతున్న ఖాళీ పోస్టులపై శ్వేతపత్రం విడుదలచేసే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఎప్పుడు భర్తీ చేస్తారో తెలియక కోటి ఆశలతో ఎదురు చూస్తున్న నిరుద్యోగ యువతకుపోరాడితేనే భవిత అని రాష్ట్ర ప్రభుత్వంపై ఏ పోరాటం చేస్తుందని అన్నారు. నిరుద్యోగ యువత దగ్గరకు వెళ్లి నిరుద్యోగ భృతి, ఉద్యోగం, ఉపాధి కోరుతూ దరఖాస్తులు నమోదు చేయాలని ఏఐవైఎఫ్ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి లంకా గోవింద రాజులు, నగర అధ్యక్షులు కంచర్ల భార్గవ్, లంకేసాయి పాల్గొన్నారు.

ప్రతిపాదనను రద్దు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఏఐటీయూసీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను బానిసలుగా చేసే విధానానికి స్వస్తి పలకాలని, 10 గంటల పని విధానాన్ని ఉప సంహరించుకోవాలని, రద్దు చేయాలని, మహిళలకు పూర్తి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. 10 గంటల పని విధానం రాష్ట్ర క్యాబినెట్లో ఆమోదం ఉప సంహరించుకోవాలని, రాత్రిపూట మహిళలతో పని చేయించాలనే ఆలోచన మానుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, స్కీమ్ కార్మికులందరికీ వర్తింపజేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా బస్టాండ్ సెంటర్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షులు ఉప్పలపాటి రంగయ్య, సీపీఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు. ఏఐటీయూసీ నాయకులు జానీ, వెంకటేశ్వర్లు, అశోక్ రెడ్డి, సుబ్బారావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యానికి
యోగాసనాలు దివ్య ఔషదం

విశాలాంధ్ర-విజయవాడ: యోగాను ప్రపంచ దేశాలు అనుకరిస్తూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడ పడంతో యోగాకు అంతర్జాతీయ ఖ్యాతి లభించిందని వరల్డ్ రికార్డు యూనియన్ ప్రతినిధి ఎలీసా రేనాల్డ్స్ తెలి పారు. ఇటీవల కృష్ణా నదిలో నిర్వహించిన 'యోగా ఆన్ వాటర్ క్రాఫ్ట్ - ఫ్లోటిం గ్ యోగా' ఈవెంట్లో పడవలపై వేలాధిమంది యోగాసనాలు వేసి ప్రపంచ రికార్డు సాధించిన నేపథ్యంలో శుక్రవారం నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్లో వరల్డ్ రికార్డు యూనియన్ ప్రతినిధి ఫ్రాన్స్‌కు చెందిన ఎలీసా రేనాల్డ్స్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశకు వరల్డ్ రికార్డు ధృవీ కరణ పత్రాన్ని (సరి ్టఫికెట్) అందజేశారు. ఈ సందర్భంగా ఎలీసా రేనాల్డ్స్ మాట్లాడుతూ 'యోగా ఆన్ వాటర్ క్రాఫ్ట్ - ఫ్లోటింగ్ యోగా' ఈవెంట్‌ను నిర్వహించి ప్రపంచ రికార్డు సాధించడం అభినం దనీయమని కొనియాడారు. యోగా అనేది నేటి ప్రపంచంలో ఒక విశ్వవ్యాప్త ఆరోగ్య సాధనంగా ఎదిగింది. 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ యోగాపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గత నెల రోజులుగా జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఎంతో శ్రమిస్తున్నారని, జిల్లావ్యాప్తంగా అనేక కార్యక్ర మాలు నిర్వహించి వేలాది మంది ప్రజలను యోగాలో భాగస్వామ్యం చేశారని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఒక చేత్తో పరిపాలనను, మరొక చేతితో యోగా కార్యక్రమాలను అద్భుతంగా నిర్వహించి ఫ్లోటింగ్ యోగాలో వరల్డ్ రికార్డ్ సాధించారన్నారు. ఈ రికార్డ్ రేపు విశాఖ పట్నంలో జరగబోయే మెగా ఈవెంట్ కు మొదటి మైలు రాయిగా నిలుస్తుందన్నారు. కలెక్టర్ లక్ష్మీశ ఆధ్వర్యంలో జిల్లా మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నాట్లు అని లంకా దినకర్ పేర్కొన్నారు. కలెక్టర్ డా. జి లక్ష్మీశ మాటాడుతూ టీమ్ ఎన్‌టి ఆర్ కృషి ప్రజలు స్వచ్ఛంద సంస్థలు ఉద్యోగులు అందరి సహకారంతోనే వరల్డ్ రికార్డు సాధించగలిగామన్నారు. ఎటువంటి ప్రతికూల పరిస్థితు లున్నా, అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించ గలమని, జిల్లా యంత్రాంగం నిరూపించిందని, ఈ ఈవెంట్ జరిగిన రోజు ప్రతికూల వాతావరణం ఉండటంతో కొంత వరకు కలవరం చెందామని అయినప్పటికీ అందరి సహకారం తో ఈ అద్భుతం సాధ్యమైందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, సబ్ కలెక్టర్ కె. చైతన్య, అమరావతి బోటింగ్ క్లబ్ సిఇవో డా. తరుణ్, ఏపి చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీఫెడరేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రెవెన్యూ వ్యవస్థ ప్రభుత్వానికి వెన్నెముక

విశాలాంధ్ర - విజయవాడ : పరిపాలనలో ప్రాచీన కాలం నుండి ప్రజలకు సేవలందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్న రెవెన్యూ వ్యవస్థ ప్రభుత్వానికి వెన్నుముఖ లాంటిదని సీసీఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి జయలక్ష్మీ అన్నారు. రెవెన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించిన వేడుకలకు సీసీఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. జయలక్ష్మీ ముఖ్య అతిథిగా హాజరై రెవెన్యూ అధికారులు సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జయలక్ష్మీ మాట్లాడుతూ రెవెన్యూ శాఖలలో పనిచేసే ప్రతి ఉద్యోగి కీలకమని ప్రజలకు పారదర్శకమైన సేవలందించి ప్రభుత్వ ప్రతి ష్టను మరింత ఇనుమడిరప చేసేం దుకు కృషి చేద్దామని అన్నారు. రెవెన్యూ శాఖలో పనిచేయడం ప్రతి ఒక్కరూ గర్వపడాల్సిన విషయమ న్నారు. భూములకు సంబంధించిన విషయాలపైనే కాకుండా ప్రజల జీవితానికి సంబంధించి ప్రతి అంశం ముడిపడి ఉంటుందన్నారు.

జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ జూన్ 20వ తేదీన రెవెన్యూ డే వేడుకలను నిర్వహించుకోవడం అనందాయకమన్నారు. పరిష్కారం కాని ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. రెవెన్యూ వ్యవస్థ ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను 99 శాతం పైగా పరిష్కరిస్తున్నామని నూరు శాతం పరిష్కరించి శాఖకు గుర్తింపు తీసుకు రావాలన్నారు. ఎప్పటికప్పుడు వస్తున్న ఆధునికతపై ఉద్యోగులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ), ఆన్‌లైన్, చాట్ జిపిటి, వంటి టెక్నాలజీని వినియోగించుకోవాలన్నారు. ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలలో అత్యంత కీలకమైన రెవెన్యూ శాఖలలో ఉద్యోగం చేయడం ఎంతో గర్వంగా భావిస్తున్నామన్నారు. రెవెన్యూ శాఖలో ఉత్తమ సేవలు అందించి పదవీ విరమణ చేసిన పలువురు ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, డిఆర్‌వో ఎం. లక్ష్మీ నరసింహం, ఆర్‌డివోలు కె. చైతన్య, కె. మాధవి, కె. బాలకృష్ణ, ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామిశెట్టి వెంకట రాజేష్, కోశాధికారి సిహెచ్ నరసింహ, సంఘ ప్రతి నిధులు రెవెన్యూ అధికారులు ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

జులై7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - గన్నవరం : నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ దిమ్మలను నిర్మించి ఘనంగా ఘనంగా చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు కృష్ణా జిల్లా ఇంచార్జ్ జలదంకి నరసింగరావు మాదిగ పిలుపునిచ్చారు. సూరంపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాదిమ్మకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు జూలై ఏడో తేదీన ఎమ్మార్పీఎస్ 31వావిర్భవ దినోత్సవం అని ప్రతి గ్రామలలో జండా దిమ్మల నిర్మించి అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి కోటా కృష్ణమోహన్ మాదిగ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ బాధ్యులు మంద వేణు మాదిగ, సూరంపల్లి మాజీ సర్పంచ్ దేవరపల్లి కోటేశ్వరరావు ,ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు దేవరపల్లి సురేష్ మాదిగ ప్రధాన కార్య దర్శి పులపాక మహేష్ పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

సుంకపల్లి వెంకట సుభాకర్ తండ్రి : సుంకపల్లి రాజారావు పేరు మీద గల పాస్‌పోర్ట్ నెం. F8872357 జిరాక్స్ నిమిత్తం ఒరిజినల్ పాస్‌పోర్ట్ తీసుకొని వెళ్ళి చూడగా కవరు జారి పడిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు.

Cell: 9989554567

బంగారు నగల వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా తెలయజేయునది ఏమనగా ది.23-06-2025 సోమవారం ఉ॥11 గం॥లకు గవర్నరుపేట బ్రాంచ్ నందు 72.42 గ్రాములు, ప్రకాష్‌నగర్ బ్రాంచి నందు 260.16 గ్రాములు, రామవరప్పాడు బ్రాంచి నందు 117.59 గ్రాములు, సత్యనారాయణ పురం బ్రాంచి నందు 101.97గ్రాములు, మంగళగిరి బ్రాంచి నందు 857.48 గ్రాములు కుదవ పెట్టిన పాత బంగారు నగలు మా హెడ్ ఆఫీస్ నందు వేలం వేయబడుచున్నవి. వేలం వేయబడుచున్న నగలు వినియోగదారుల సమయం దాటిపోయి నందున, వారందరికి మా వేలం పాట ప్రకటనలు రిజిష్టర్ పోస్టు ద్వారా పంపడం జరిగినది. వేలం పాటలో పాల్గొనే వ్యక్తి తమ అడ్రస్ ప్రూఫ్ & ఐ.డి.ప్రూఫ్ వెంటతీసుకుని రావలెను. సెక్యూరిటి డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై నిబంధనల కొరకు దయచేసి మా హెడ్ ఆఫీసు నందు సంప్రదించగలరు.

H.O.అరుణా ఫైనాన్స్ లిమిటెడ్
డోర్ నెం. 59-2-1/2, మొదటి అంతస్తు,
అమ్మ ఫంక్షన్ హాల్, అశోక్‌నగర్, విజయవాడ
సెల్: 88851 22377

ప్రకటన

నా క్లయింటు యన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ, గాంధీనగర్, జ్ఞావలి వీధి, డో.నెం. 26-4-14రు కాపురస్తులు పెద్దిభొట్ల లేటు బ్రహ్మయ్య గారి కుమారుడు పెద్దిభొట్ల శ్రీకృష్ణమూర్తి గారి సంజాయిషీ పొంది, యావన్మందికి తెలియచేయునది ఏమనగా సదరు పెద్దిభొట్ల శ్రీ కృష్ణమూర్తిగారు వారి స్వార్జితపు సొమ్ముతో క్రయం పొంది, వారి పేరుతో విజయవాడ సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో 1వ పుస్తకం, 1222 వాల్యూం, 190 ల 193 పుటలలో నెం. 1396/1973రుగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్టి విక్రయ దస్తావేజును ఫోటోస్టాట్ తీయించుటకు గాను ది. 16-06-2025వ తేదీన వారి ఇంటినుండి గాంధీ నగర్ సెంటర్‌కు జిరాక్సు నిమిత్తం వెళ్ళి చూసుకొనగా సదరు దస్తావేజు గల కవరు ఎక్కడో పడిపోయినది. ఎంత వెతికిననూ దొరకలేదు. సదరు దస్తావేజును పయోగించి ఎవరైనా ఎట్టి అన్యాక్రాంతములు చేసిననూ అవి ఏమియు చెల్లవనియూ మరియు సదరు డాక్యుమెంటును ఉపయోగించి ఎవరైనా ఏదైనా లావాదేవీలు జరిపినచో అట్టివారిపై సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకోబడును అని ఈ ప్రకటన మూలంగా తెలియచేయడమైనది. సదరు డాక్యుమెంటు దొరికిన వారు క్రింది చిరునామాకు 07 రోజులలోపుల తెలియపరచగలరు.

ఇట్లు
వి.బి. బాపయ్య, న్యాయవాది
డో.నెం. 26-6-6, పాపయ్య వీధి,
గాంధీనగర్, విజయవాడ-520003
ఫోన్: 9603075838, 9247134927

ఆర్కెకు ఎమ్మెల్యే వెనిగండ్ల అభినందనలు

విశాలాంధ్ర - గుడివాడ : రక్తదాత అవార్డు అందుకున్న సామాజికవేత్త డాక్టర్ మాచర్ల రామకృష్ణ(ఆర్కె)ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అభినందించారు. శుక్రవారం స్థానిక రాజేంద్రనగర్ లోని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్వగృహంలో బిజెపి పట్టణాధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ(ఆర్కె)ను ఎమ్మెల్యే వెనిగండ్ల రక్తదానం చేసినందుకు నెల్లూరులో ఘనంగా సత్కరించి అవార్డు రావడాన్ని అభినందించారు. ఆర్కేకి, బాలుకి, మన జిల్లాలో అత్యధిక రక్తదానం చేయడం వల్ల ప్రథమ స్థానం సాధించి కలెక్టర్ చేతుల మీదుగా రక్తదాత అవార్డు రావడం మన గుడివాడ పట్టణానికి గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ బిజెపి పట్టణ మహిళా అధ్యక్షురాలు బోనం గోపిక, చరణ్, శివ, లంక రాంబాబు, ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.

9 గంటల పనివిధానం దుర్మార్గం : ఏఐటీయూసీ

విశాలాంధ్ర - గుడివాడ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 8గం॥ల పని విధానాన్ని రద్దు చేసి 9గం॥ పని విధానాన్ని అమలు చేయాలని చూడడం దారుణమని ఏఐటియుసి, సిఐటియుల సంయుక్త అధ్వర్యంలో శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం సమీపంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు చింతలూరి సత్యనారాయణ, ఆర్‌సిపి రెడ్డి, ధనాల సత్యానారాయణలు మాట్లాడుతూ నాలుగు లేబరు కోడ్లను తొమ్మిది గంటల పని విధానాన్ని రద్దు చేయాలన్నారు. పనిగంటల విషయంలో అన్ని యూనియన్లు కలిసి పోరాటాలు చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో లంకా సురేంద్ర, రజనీ, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌గా జయలక్ష్మి

విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడ డ్రగ్ ఇన్స్పెక్టర్‌గా జయలక్ష్మి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కొవ్వూరు నుండి బదిలీపై జయలక్ష్మి గుడివాడ వచ్చారు. అమె మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు నాణ్యమైన ఔషధాలు అందేలా కృషి చేస్తానన్నారు.

వడ్డీ పడకుండా పన్ను చెల్లించేందుకు 30న ఆఖరు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర ప్రజలు నగర పాలక సంస్థకు చెల్లించే వివిధ పన్నులు వడ్డీ పడకుండా చెల్లించేం దుకు ఆఖరి తేదీ జూన్ 30 అని నగరపాలక సంస్థ రెవెన్యూ డిప్యూటీ కమిషనర్ జి.సృజన శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలందరూ తమకు వర్తించే వివిధ పనులైన ఆస్తిపన్ను, ఖాళీ స్థలాల పన్ను, డ్రైయినేజ్ పన్ను, నీటి పన్ను సకాలంలో చెల్లిం చాలని కోరారు. పన్నులు చెల్లించని యెడల జులై 1 నుండి వడ్డీ పడుతుందని, కావున నగర ప్రజలందరూ వడ్డీ పడకుండా సకాలంలో పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

గ్రామాలలో యోగాంధ్ర-25కు సర్వంసిద్ధం

విశాలాంధ్ర - కూచిపూడి : 11వ అంతర్జా తీయ యోగ దినోత్సవ వేడుకల నిర్వహణకు కొన్ని గంటల వ్యవధి మాత్రమే ఉండడంతో ఆయా పంచాయతీ కార్యదర్శులు సర్వం సిద్ధం చేశారు. ప్రతి గ్రామంలో ఆయా జనాభా ప్రాతిపదికన ఐదు నుంచి పది లోపు ప్రాంతాలను ఎంపిక చేశారు. ఆ ప్రాంతాలలో యోగా నిర్వహణకు గ్రీన్.మాట్ వేసి, బిస్కెట్లు, మంచినీటి వసతులతో పాటు ఆకర్షణీయమైన బ్యానర్లు ఏర్పాటు చేయడంలో నిమగ్నమైయ్యారు. గ్రామ పంచాయతీలకు"యోగాంధ్ర- 25 "నిర్వహణకు ప్రభుత్వం ప్రస్తుతంఏవిధమైన నిధులు మంజూరు చేయకపోయినా పంచాయతీలకు దీని నిర్వహణ భారమైనా ఆ ప్రాంతాలను సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. మండలంలోని 21 గ్రామపంచాయతీలలో 142ప్రాంతాలలో తొలిసారిగా యోగ దినోత్సవాన్ని నిర్వహిస్తుండగా దీనిని విజయవంతం చేయడానికి వివిధ శాఖల అధికారులు తమ వంతు కృషి చేస్తున్నారు.

చైతన్య పాఠశాల పాఠ్యపుస్తకాల అమ్మకాలపై

ఏఐఎస్ఎఫ్ నాయకుల నిరసన

విశాలాంధ్ర -గుడివాడ : స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలలో ప్రభుత్వ నియమా నిబంధనలు పాటించకుండా పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు యూనిఫామ్ స్టేషనరీ ఐటమ్స్ అమ్ము తున్న వాటిని తీసుకొని వచ్చి ఆందోళనలను అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా కార్యదర్శి షాదిక్‌బాబు అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య పాఠశాలపై స్థానిక ఎంఈఓ సమాచారం తెలియజేయగా వెంటనే స్పందించిన ఎంఇఓ శ్రీ చైతన్య పాఠశాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాదిక్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థలు అక్షరాల పేరుతో లక్షల రూపాయలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి దోచుకుంటున్నారన్నారు. రూ. 15000 నుంచి 35000 వరకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ పేరుతో పాఠశాల పేర్లు ముద్రించి అమ్ముతున్నారు. ఇలాంటి పాఠశాలలపై కనీసం తనిఖీలు కూడా నిర్వహించకుండా విద్యాశాఖ అధికారులు విధులు నిర్వహించడం బాధకరమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, విద్యాశాఖ అధికారులులు స్పందించకపోతే అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) అధ్వర్యంలో కృష్ణా జిల్లా వ్యాప్తంగా ప్రవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల పైన ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ధీరజ్, సాహిత్,భాష, వికాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

విపత్తు నివారణకు మోక్ డ్రిల్

విశాలాంధ్ర - విజయవాడ కార్పొరేషన్ : ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మిశా ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ అధ్వర్యంలో శుక్రవారం ఊర్మిళ నగర్, పాత రాజరాజేశ్వరి పేట, జోజి నగర్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం, వరదలు వచ్చిన సమయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశా లపై అవగాహన కల్పించారు. విపత్తు సమయంలో ప్రజలకు సహాయపడటానికి వచ్చే సచివాలయం సిబ్బందికి సహకరించాలని అవగాహన కల్పించారు. ఇంజనీరింగ్, ప్రజారోగ్యం, పట్టణ ప్రణాళిక సిబ్బంది సమన్వయంతో జరిగిన ఈ మోక్ డ్రిల్‌లో, భారీ వర్షాలు కురిసినప్పుడు ఎక్కువగా నీరు నిల్వ ఉండే ప్రదేశాలు, అక్కడ ఇంజనీరింగ్, ప్రజారోగ్య సిబ్బంది తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టాల్సిన పనులు మోక్ డ్రిల్ రూపంలో చూపించారు. ప్రతి సచివాలయంలో వీటిని సూచించే డిస్ప్లే బ్యానర్లు పెట్టి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. సచివాలయం సిబ్బంది అవగాహన కల్పించడమే కాకుండా మరోవైపు శాశ్వత పరిష్కారం కోసం అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, శానిటరీ సూపర్‌వైజర్ సోమ రాజు, ఇంజనీరింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

హాస్య రసోదయశాల జంధ్యాల

విశాలాంధ్ర - విజయవాడ కల్చరల్ : చలనచిత్రాలలో హాస్యాన్ని పండించే జంధ్యాల హృదయం హాస్య రసోదయశాల అని ఆయన తిరిగి జన్మిస్తే చిత్రాలలో హాస్య రసశకం కొనసాగుతుందని ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ అన్నారు. కళా మంజరి సాంస్కృతిక సేవా సంస్థ, సి రామ మోహనరావు కల్చరల్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో హాస్యబ్రహ్మ జంధ్యాల 24వ వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా తుమ్మల పల్లి కళాక్షేత్రంలో జంధ్యాల విగ్రహానికి పూజాదికములు నిర్వహించి అంజలి ఘటించారు. డాక్టర్ ఎంసి దాస్ తనకు జంధ్యాలతో ఉన్న సాన్నిహిత్యాన్ని వివరిస్తూ నటునిగా, రచయితగా, నిర్మాతగా, దర్శకునిగా జంధ్యాల హాస్యానికి పెద్దపీట వేస్తూ తన ప్రస్థానాన్ని కొనసాగించారన్నారు. ఏపి నటి నట నాట్య వృత్తి కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ వేముల హజరత్తయ్య గుప్తా మాట్లాడుతూ సందేశంతో పాటు ఎవరినీ నొప్పించని పూర్తి నిడివి గల హాస్య చిత్రాలను నిర్మించి ప్రేక్షకులను హాస్య రస జగత్తులో విహరింపచేసే జంధ్యాల హాస్యానికి చిరునామా అని అభివర్ణిస్తూ, ఆయన రచించిన నాటికలు పలుసార్లు ప్రదర్శించి తాను అవార్డులు కూడా అందుకున్నానన్నారు. సంస్థలు పేద కళాకారులకు చీరలు, నూతన వస్త్రాలు అందజేశారు. పివి ఎల్, హరగోపాల్ నిర్వహించిన కార్యక్రమంలో మాదుగుల రామకృష్ణ, కంది గంగాధర రావు, మల్లేశ్వర పట్నాయక్, మార్కండేయరాజు, చింతకాయల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్చరీలో షణ్ముఖి నాగసాయికి సిల్వర్ మెడల్

విశాలాంధ్ర - విజయవాడ (వన్‌టౌన్): ఈనెల 15వతేదీ నుంచి 20వతేదీ వరకు సింగపూర్‌లో 2025 ఏషియా కప్ లెగ్ 2లో ఆంధ్ర ప్రదేశ్ కంపౌండ్ విభాగానికి చెందిన బి.షణ్ముఖి నాగసాయి ఒలింపిక్ రౌండ్‌లో 144-146 పాయింట్ల తేడాతో ఓటమి చెంది సిల్వర్ మెడల్ సాధించినట్లు ఏపీ ఆర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చెరుకూరి సత్యనారాయణ పేర్కొన్నారు. మిక్స్‌డ్ విభాగంలో 153-155 పాయింట్ల తేడాతో ఖజికిస్తాన్ పై ఓటమి చెంది సిల్వర్ మెడల్ సాధించిందన్నారు. కాంపౌండ్ బాయ్స్ విభాగంకు చెందిన టి.గణేష్ మణిరత్నం టీమ్ విభాగంలో 231- 235 పాయింట్ల తేడాతో ఖజికిస్తాన్ ఓటమి చెంది సిల్వర్ మెడల్ సాధించారు. వీరు ఇరువురిని వారి కోచ్ అభినందించారు.

అగ్ని ప్రమాద కుటుంబానికి దోవా గోవర్ధన్ చేయూత

విశాలాంధ్ర - అవనిగడ్డ : మండలంలోని ఎడ్లంక గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదం జరిగి మునిపల్లి బాలస్వామి నివాసం కాలి బూడిదవ్వగా వారికి కృష్ణాజిల్లా మాల మహానాడు నేత దోవా గోవర్ధన్ చేయూతను అందించారు, అగ్ని ప్రమాదంలో కాలిపోయిన ఇంటిలో నివసించే వృద్ధ దంపతులు ఆర్థికంగా నష్టపోయిన విషయం తెలిసి మునిపల్లి బాలస్వామి పై అభిమానంతో ఆ కుటుంబానికి దోవా గోవర్ధన్ తనవంతుగా నిత్యవసర సరుకులతో పాటు 7000? రూపాయల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం వారికి అందించారు, తమ గ్రామంలో అందరికీ గౌరవ ప్రదమైన వ్యక్తిగా పేరున్న మునిపల్లి బాలస్వామికి ఇలాంటి విపత్తు సంభవించడం తనను కలచివేసిందని ఆయనకు తాను చేసింది చిన్న సహాయమేనని తెలిపారు, ఈ కార్యక్రమంలో గోవర్ధన్ తండ్రి దోవా బసవకోటయ్య, గ్రామస్తులు నలిగెల నరసింహారావు, నలిగిల బాబురావు. పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

టీడీపీలోకి ఉపసర్పంచ్ వైసీపీకి రాజీనామా

విశాలాంధ్ర - అవనిగడ్డ: పాత ఎడ్లంక ఉపసర్పంచ్ వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు . మండల పరిధిలోని పాత ఎడ్లంక గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ నాగనేని నాగరాణి వైసిపి పార్టీకి రాజీనామా చేసి మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో టిడిపి తీర్థం తీసుకోగా చిట్టి బాబు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు . ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు లుక్కా పిచ్చయ్య మెగావత్తు గోవి, మాజీ ఎంపీటీసీ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, అవనిగడ్డ పంచాయతీ వార్డు సభ్యులు అడపా వెంకటేశ్వరరావు, మాజీ పంచాయతీ వార్డు సభ్యులు దేగల రాఘవ, టిడిపి సీనియర్ నాయకులు విశ్వనాధుని మురలి, మండలి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వసతి గృహాలను వెంటనే ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - మచిలీపట్నం : విద్యార్థులకు వసతి గృహాలు ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీ సంక్షేమం, సాధికారత డిప్యూటీ డైరెక్టర్ శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు సేకుబోయిన సుబ్రహ్మణ్యం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో విద్యార్థిని విద్యార్థులకు వసతి గృహాలు లేక అనేక ఇబ్బందులు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ విషయాన్ని అధికారులు గుర్తించాలని ఆయన విన్నవించారు. మూసివేసిన గుడివాడి - పెనమలూరు, గన్నవరం, హాస్టల్స్‌ని అందుబాటులో ఉంచాలని, కృష్ణా యూనివర్శిటీ ఓపెన్ అయిన తరువాత విద్యార్థులు బాగా పెరిగారు కాబట్టి రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన వారికి ఇక్కడ సదుపాయాలను కల్పించాలని, మూడు హాస్టల్స్‌ని ఇక్కడే పెట్టించాలని, బీ.సి సంక్షేమ హాస్టల్స్ విద్యార్థుల మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని. బీ.సి. భవన్, బీ.సి. స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేయాలని, వసతి గృహాల్లో మెస్ ఛార్జీ లు పెండింగ్‌లో ఉన్న బిల్స్ వెంటనే మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జోగిశివ, చింతపట్ల నాని, భోగి రెడ్డి సుభాని, ఎం రామారాజు, ఎన్ అన్సారి, జన్ను గోవిందు, సిహెచ్ కోటేశ్వరరావు, గోపి, పి. సాంబయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర

లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

విశాలాంధ్ర - మచిలీపట్నం : కార్మికులపై అధిక ఒత్తిడి తెచ్చే విధంగా తీసుకు వస్తున్న లేబర్ కోడ్స్ తిప్పి కొట్టాలని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిటీ సభ్యులు మోదుమూడి రామారావు పిలుపునిచ్చారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని కోరుతూ, ఉద్యోగ, కార్మిక పని గంటలు 8 నుండి 10 గంటల పెంపును వ్యతిరేకిస్తూ ఏఐటీయూసీ, సీఐటీయూ,ఎఫ్‌టియు (న్యూ), ఐఎన్‌టియుసి, స్వతంత్ర ఫెడరేషన్ల ఆధ్వర్యంలో స్థానిక రేవతి హాల్ సెంటర్లో ఒంటి కాళ్లు పై నిలబడి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల నాలుగో తారీఖున రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో రోజుకు ఎనిమిది గంటల పనిని 10 గంటలకు చేయుటకు నిర్ణయించడాన్ని ఆయన తప్పు పట్టారు. మహిళా కార్మికులకు ఇష్టం లేకపోయినా నైట్ షిఫ్ట్‌లో పని చేయించాలని నిర్ణయించడాన్నీ ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులకు పథకాలు వర్తింప చేయాలని చూడటం రాష్ట్ర ప్రభుత్వాన్ని తగదని ఆయన ఎద్దేవా చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మరాపు పోలి నాయుడు మాట్లాడుతూ కార్మిక చట్టాలను రదు చేసి వాటి స్థానాల్లో కొత్త చట్టాలను తెచ్చి కార్మికులకు ద్రోహం చేస్తున్నాయని ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసిన చంద్రబాబు నాయుడు ప్రస్తుతం కార్మికుల కోసం ఏమాత్రం ఆలోచించకుండా ద్రోహం చేస్తున్నాడని ఆయన దుయ్యబట్టారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం ఫిలిప్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వ విధానాలకు తగ్గట్లుగా మన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కార్మికుల జీవితాలతో లేబర్ కోడ్స్ తీసుకొచ్చి వారి జీవితాలను సర్వనాశనం చేస్తుందని దీనికి ప్రతి ఒక్క కార్మికుడు తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఒంటి పులి లక్ష్మణరావు, యర్రం శెట్టి ఈశ్వరరావు, సిఐటియు నాయకులు బురా సుబ్రహ్మణ్యం, కె.వి గోపాలరావు, టీ. చంద్రపాల్, సిహెచ్ జయరావు, ఏఐఎఫ్‌టుయు (న్యూ) నాయకులు బి. వెంకట్రామయ్య పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న వీఆర్‌ఏ

విశాలాంధ్ర -కూచిపూడి : తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం "రెవెన్యూ దినోత్సవం" వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభాకార్యక్రమంలో తహశీ ల్దార్ కే. మస్తాన్ తాము అందించే సేవలను సభా ముఖంగా ప్రజలకు వెల్లడించారు. రెవెన్యూ డే సంద ర్భంగా మొవ్వకు చెందిన ఏడుగురు సీనియర్ సిటిజన్స్‌ను, విశ్రాంత విఆర్‌ఓలు రాయ పాటి ప్రసాద్ (కోసూరు), కర్రాశ్యామ సుందరరావు (పెద పూడి) లను సత్కరించారు. అలాగే శాఖా పరంగా విశేష సేవలు అందిస్తున్న ఆరేపల్లి రవి (వీఆర్వో), కొండేటి నాగరాజు, చేవెంద్ర నీలిమ (వీఆర్‌ఏ)లు, బి. రామశివప్రసాద్ (సర్వేయర్) లను ప్రశంసా పత్రాలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కే మస్తాన్‌తో పాటు డిప్యూటీ తహశీల్దార్లు సిహెచ్ రఘురాం (రెవెన్యూ), పి జగన్‌మోహనరావు (రీ సర్వే), ఆర్ ఐ ఏ విజయ దుర్గ, సీనియర్ అసిస్టెంట్ ఎల్ రామ మోహన రావు, జడ్పీటీసీ పార్వతి, పలువురు సర్పంచులు, వీఆర్వోలు , సిబ్బంది పాల్గొన్నారు.

తాళాలు వేసి ఉన్న రెండు ఇళ్లలో చోరీలు

- రూ.25 వేలు నగదు, మరో ఇంట్లో రూ.50వేలు, కాసు బంగారం అపహరణ

విశాలాంధ్ర - విజయవాడ (క్రైం) : విజయవాడ సత్యనారాయపురం లక్ష్మీ నగర్‌లో దొంగలు పడ్డారు. తాళాలు వేసి ఉన్న రెండు ఇళ్లల్లో చోరీలు జరిగాయి. ఈ ఘటనలో ఒక ఇంట్లో రూ.25 నగదు, మరో ఇంట్లో రూ.50 నగదుతో పాటు కాసు బంగారం అపహరించారు. శుక్రవారం సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈఘటన జరిగింది. లక్ష్మీనగర్ మూడోవ లైన్‌కు చెందిన కోడె వెంకటేశ్వరరావు ఆయన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ వెళ్లారు. ఇంటి తాళం పగలకొట్టి ఉండటం ఆద్దెకు ఉన్న వారు చూసి తమ యజమానికి సమాచారం అందించారు. వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు చోరీ జరిగిన తీరును పరిశీలించారు. ఇంట్లో ఉండాల్సిన రూ.25వేలు నగదు, చోరి జరిగి నట్లు గుర్తించారు. బాధితులు హైదరాబాద్ నుంచి వచ్చిన తరువాత ఇంట్లో వస్తువులు ఎంత చోరీకి గురైందని తెలిసే అవకాశం ఉంది. మరో ఇంట్లో రూ.50 వేలు నగదుతో పాటు కాసు బంగారం అభరణాలను దోచుకున్నారు. ఆ ఇంటి యజమాని విదేశాల్లో ఉన్నట్లు తెలిసింది. సమాచారం అందుకున్న సీఐ లక్ష్మీనారాయణ ఘటనస్థలానికి చేరుకుని వివరాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు.

కమ్యూనిటీ భవనాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - చల్లపల్లి : గ్రామాల్లో మౌళిక సౌకర్యాల అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలసౌరి తెలిపారు. శుక్రవారం చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని రామానగరంలో ఎంపీ బాలసౌరి ఆధ్వర్యంలో నేషనల్ థర్మల్ పవర్ కార్పోరేషన్ సీఎస్ఆర్ నిధులు రూ.65 లక్షలతో నూతనంగా నిర్మించిన బహుళ ప్రయోజన సామాజిక భవనాన్ని ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్లు ముఖ్య అతిధులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, ఎంపీ నిధులు, సీఎస్ఆర్ నిధులతో పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. పేద వర్గాల కోసం నిర్మిస్తున్న కమ్యూనిటీ భవనాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, సీఎస్ఆర్ నిధుల సాధనలో ఎంపీ బాలసౌరి చేసే కృషి ఇతర ఎంపీలకు స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. ఏపీ అగ్నికుల కార్పోరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, కేసీపీ కమ్యూనిటీ సర్వీస్ ట్రస్ట్ సీఈవో జి.వెంకటేశ్వరరావు, ఎంపీపీ కోట విజయరాధిక, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, సర్పంచ్లు కొల్లూరి కోటేశ్వరరావు, పైడిపాముల కృష్ణకుమారి, అంకం మారుతీరావు, ఎంపీటీసీలు మాలెంపాటి శ్రీనివాసరావు, మేకా బంగారుబాబు, షేక్ నబీ ఘోరి, టీడీపీ, జనసేన నేతలు పాల్గొన్నారు.

ప్రజాసంఘాల నిరసన

విశాలాంధ్ర - చల్లపల్లి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేఖ విధానాలను నిరసిస్తూ శుక్రవారం స్థానిక ప్రధాన సెంటర్లో సీఐటీయూ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. పనిగంటల పెంపు విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ రంగ స్థలను పరిరక్షించాలనీ, సమానపనికి సమాన వేతనం ఇవ్వాలనీ, రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జీవో 21ని రద్దుచేయాలని కోరారు. అంగన్వాడీ, ఆశ కార్యకర్తలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలనీ, పంచాయతీ కార్మికులకు టెండర్ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాలనీ డిమాండ్ చేశారు. రాష్ట్ర గీత కార్మికసంఘం అధ్యక్షులు వాకా రామచంద్రరావు, జిల్లా రైతుసంఘం నాయకులు యద్దనపూడి మధు, సీఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్.గంగాభవానీ, ఎండి. కరీముల్లా, కాంగ్రెస్ పార్టీ నేతలు మీర్ రిజ్వాన్, జగ్గారపు బాబూరావు పాల్గొన్నారు.

పున్నమి ఘాట్ వద్ద పారిశుద్ధ కార్మికులసంఖ్య పెంచాలి

విశాలాంధ్ర - విజయవాడ (వన్‌టౌన్) : భవానిపురం పున్నమి ఘాట్ ప్రాంతంలో వీఐపీల ప్రోగ్రాములు ఎక్కువగా జరుగుతున్నాయని ఈ ప్రాంతంలో ప్రత్యేకంగా పారిశుద్ధ్య కార్మికుల బ్యాచ్ ఏర్పాటు చేయాలని విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి బుద్దే రాజా డిమాండ్ చేశారు. శుక్రవారం 40వ డివిజన్ శానిటరీ కార్యాలయం వద్ద జరిగిన కార్నర్ మీటింగ్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో రోజురోజుకీ చెత్త సేకరణ పెరిగిపోతున్నదని కానీ పారిశుద్ధ కార్మికుల సంఖ్య మాత్రం పెరగటం లేదని అన్నారు. డివిజన్ కార్మికులతో సంబంధం లేకుండా పున్నమి ఘాటు ప్రాంతంలో గతంలో పది మంది వరకు కార్మికులు ప్రత్యేకంగా పనిచేసేవారని, కానీ ప్రస్తుతం డివిజన్ కార్మికులే ఆ ప్రాంతాన్ని కూడా చూడాల్సి వస్తుందన్నారు. దీంతో 40 డివిజన్ పారిశుద్ధ కార్మికుల పైన పని భారం పెరిగిపోయిందన్నారు. తక్షణం నగరపాలక సంస్థ అధికారులు దృష్టి పెట్టి ప్రత్యేకంగా పది మంది మున్సిపల్ కార్మికులతో కూడిన పరిశుద్ధ కార్మికుల బ్యాచ్‌ను పున్నమిఘాట్ పరిసర ప్రాంతాలలోఏర్పాటుచేయాలని కోరారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జక్కీ జేమ్స్, కోశాధికారి తుపాకుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఉత్తమ తహశీల్దారుగా విజయ ప్రసాద్

విశాలాంధ్ర - ఘంటసాల: మండల కేంద్రమైన ఘంటసాల తహసీల్దారుగా పనిచేస్తున్న బి విజయ్ ప్రసాద్ ఉత్తమ తహసిల్దార్‌గా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ డీకే బాలాజీ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, రాజకీయ నాయకులు తదితరులు అభినందనలు తెలియజేశారు. తహసిల్దార్ విజయ ప్రసాద్ మాట్లాడుతూ నా ఈ ఉత్తమ తహసిల్దార్ గా ప్రశంసా పత్రం అందుకోవటం తమ సిబ్బంది, మండల రాజకీయ నాయకులు సహకారంతోనే అవార్డు అందుకున్నట్లు ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

22న డాక్టర్ ఎం సుబ్బారావు సెంటర్ ఫర్ కార్డియాక్ కేర్ ప్రారంభం

విశాలాంధ్ర- విజయవాడ లబ్బీపేట : డాక్టర్ ఎం సుబ్బారావు సెంటర్ ఫర్ కార్డియాక్ కేర్ " ఆరోగ్య "యూరాలజీ అండ్ గైనకాలజీ సెంటర్‌ను ఈ నెల 22వ తేదీన విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ చిన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మురళీకృష్ణ తెలి పారు. గుండె జబ్బులు కిడ్నీకి సంబంధించిన సమ స్యలు గైనకాలజీ గర్భకోశ వ్యాధుల చికిత్సలను విజయవాడ నగర వాసుల కోసం అందుబాటులోకి తీసు కురానున్నట్లు ఆయన తెలియజేశారు. శుక్రవారం హాస్పటల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ అత్యధిక వైద్య సదుపాయాలతో కూడిన డాక్టర్ ఎన్ సుబ్బా రావు కార్డియాక్ మెడిసిన్ సెంటర్ ఆంధ్ర గైనకాలజీ సెంటర్‌ను నూతనంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నిష్ణాతులు అయిన వైద్యులు వైద్య సేవలు అందిస్తారని ఆధునిక పద్ధతులలో వైద్యం అందిస్తారని వివరించారు. ఈనెల 22వ తేదీన విజయవాడ పార్ల మెంటు సభ్యులు కేసినేని శివనాద్ చిన్ని శాసన సభ్యులు గద్దె రామ్మోహన్ బోండా ఉమా మహేశ్వ రరావు చేతులమీదుగా హాస్పిటల్ ప్రారంభం కానుం దని చెప్పారు. విజయవాడ నగర ప్రజలు తమ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్. పవన్ నల్లమోతు, కార్డియలాజిస్ట్, డాక్టర్ వరుణ్ నల్లమోతు, కార్డియాలాజిస్ట్, డాక్టర్. తుమ్మల వర్షిణి, గైనకాలజిస్ట్ వైద్యులు పాల్గొన్నారు.

'మీ కోసం' బీమాను తీసుకువచ్చిన బజాజ్ అలియంజ్

విశాలాంధ్ర - విజయవాడ : భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థలలో ఒకటైన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఆంధ్రప్రదేశ్ నివాసుల నిర్దిష్ట ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి శ్రద్ధతో రూపొందించబడిన 'మీ కోసం' అనే ఒక సరికొత్త హెల్త్ ఇన్సూరెన్స్ ప్రోడక్ట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్టు బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ప్రతినిధి డాక్టర్ తపన్ సింఘేల్ తెలిపారు. 'మీ కోసం' అనేది కేవలం ఒక హెల్త్ ప్లాన్ మాత్రమే కాదని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ప్రత్యేక వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించబడిన కవరేజ్‌తో నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను రాష్ట్ర ప్రజలకు అందుబాటులో తీసుకురావడానికి చూపే నిబద్ధత అన్నారు. ప్రాంతాల వారీగా ఆరోగ్య సంరక్షణ సవాళ్లు, ఖర్చులు మరియు అందుబాటులో ఉండే చికిత్స మారుతుంటాయి అని అర్థం చేసుకున్న బజాజ్ అలియంజ్, అందరికీ ఒకే రకమైన పరిష్కారం అందించడానికి బదులుగా వ్యక్తిగతీకరించిన కవరేజ్ అందించడానికి 'మీ కోసం' ను రూపొందించిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ఆసుపత్రి మౌలిక సదుపాయాలు మరియు ధరలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో నివసించే ప్రజలు తమకు అవసరమైన రక్షణను పొందే విధంగా ఈ ప్లాన్ ప్రత్యేకంగా వారి కోసం రూపొందించబడిందని చెప్పారు.

తక్కువ ధరలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా రూపొందించబడిన 'మీ కోసం' ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం ప్రత్యేకంగా కస్టమైజ్ చేయబడిన ప్రీమియంలతో విస్తృతమైన కవరేజ్ అందిస్తుంది. పాలసీ వ్యక్తిగత, ఫ్లోటర్ వేరి యంట్లలో అందుబాటులో ఉందని, ఈ కారణంగా ఇది వ్యక్తులకు, కుటుంబాలకు ఒక అనుకూలమైన పరిష్కారంగా నిలుస్తుందన్నారు. రూ.5 లక్షల నుండి రూ.20 లక్షల వరకు ఉండే ఫ్లెక్సిబుల్ ఇన్సూరెన్స్ మొత్తం ఎంపికలతో, యువ ప్రొఫెషనల్స్ నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ వారి ప్రత్యేక హెల్త్‌కేర్ అవసరాలకు తగిన కవరేజ్ ఎంపికను 'మీ కోసం' అందిస్తుందని తెలిపారు.

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

విశాలాంధ్ర-పొన్నూరు : కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ కగార్' పేరుతో మావోయిస్టు ఉద్య మంపై ఉక్కుపాదం మోపి విప్లవ విద్యార్థులను హత్య చేస్తుందని పౌర హక్కుల సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ టి.రాజారావు విమర్శించారు. పొన్నూరులోని మానవ హక్కుల వేదిక కార్యాలయంలో శుక్రవారం ప్రజా సంఘాల నాయకులు మీడియాతో మాట్లాడారు. ఈ నెల 22వ తేదీన గుంటూరు ఎన్జీఓ హోంలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పులుపునిచ్చారు. ఈ సంద ర్భంగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో జీఎస్ రాయల్(హెచ్ఆర్ఎఫ్), శ్రీనివాస్ తోడేటి (కేవీపీఎస్), ప్రజా కళాకారులు విజయ్, గంటా రాజేంద్ర, కామ్రేడ్ కోటేశ్వరరావు, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, మున్ని తదితరులు పాల్గొన్నారు.

వెలుగు సిబ్బందికి గాయాలు

విశాలాంధ్ర- యడ్లపాడు : రోడ్డు ప్రమాదంలో యడ్ల పాడు మండల వెలుగు ఉద్యోగులు గాయపడ్డారు. బాధితుల కథనం మేరకు వెలుగు సొలస క్లస్టర్ సీసీ జి.నాగేశ్వరరావు, వీఓఏ షేక్ రహేనా స్వయం సహాయక సంఘాల విధి నిర్వహణలో భాగంగా శుక్రవారం కొండవీడు వెళ్లారు. అదే పనిపై పక్కనే ఉన్న సంతపేటకు నడుచుకుం టూ వెళుతుండగా మద్యం సేవించి ద్విచక్ర వాహ నంపై వస్తున్న షేక్ జహీర్ వెలుగు ఉద్యోగులను ఎదురుగా ఢీకొట్టాడు. ప్రమాదంలో నాగేశ్వరరావు కాలు విరిగిపోయింది. రహనాకు స్వల్ప గాయాలయ్యాయి. నాగేశ్వరరావును 108లో నరసరావుపేట ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులకు పిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు.

సకాలంలో సేవలు అందించాలి

విశాలాంధ్ర-పెదనందిపాడు : గ్రామాలలో రెవెన్యూ సిబ్బంది ప్రజలకు సకాలంలో సేవలందించాలని తహశీల్దార్ ఎస్.హేమాప్రియ అన్నారు. రెవెన్యూ దే సందర్భంగా తన కార్యాలయ ప్రాంగణంలో శుక్ర వారం ఏర్పాటు చేసిన సభలో ప్రజలకు ఉత్తమ సేవలందించిన రెవెన్యూ సిబ్బందికి ప్రశంసాపత్రా లను అందజేసి మాట్లాడుతూ జూన్ 20వ తేదీన రెవెన్యూ దేను అధికారికంగా జరుపుకోవాలని ప్రభు త్వం నిర్ణయించడం పట్ల ఆమె హర్షం వ్యక్తంచేసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో సీనియర్ అసిస్టెంట్ సాహితీప్రియ, సర్వేయర్ శ్రీనివాసరావు, వీఆర్వోలు అనిల్, సునీల్, వీఆర్ఏలు ప్రసాద్, ఖాసింలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ షేక్ కరిముల్లా, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అబిద్అలీ, వీఆర్వోలు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-పొన్నూరు: దొప్పలపూడి గ్రామం అడ్డరోడ్డు దగ్గర కుమార్ రైస్ మిల్లు వెనక డొంకలోని ఓ చెట్టుకు శుక్రవారం దొప్పలపూడి గ్రామానికి తమలపాకుల కోటయ్య (35) రక్తపు మడుగులో చెట్టుకు వేలాడుతూ కనిపించాడు. స్థానిక రైతులు గమనించి పట్టణ పోలీసులకు సమాచారం అందించగా సీఐ వీరా నాయక్ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని అత్యా ? ఆత్మహత్య ?.. అనే కోణంలో విచారిస్తున్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

ఘనంగా యోగా దినోత్సవం



విశాలాంధ్ర-పెదకాకాని : కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి సంవ త్సరం జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సెయింట్ జోసెఫ్ పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం యోగా దినోత్సవం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రధా నాధ్యాపకురాలు సిస్టర్ సంధ్యా రాణి మాట్లాడుతూ శారీరక, మాన సిక ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో యోగా మహత్తర పాత్ర పోషిస్తోంద న్నారు. రోజూ కొన్ని నిమిషాలు యోగా సాధన చేయడం ద్వారా విద్యార్థుల దైహిక స్థితి మెరుగవు తుందని చెప్పారు. ఏకాగ్రత పెరు గుతుందన్నారు. పాఠశాల శారీరక విద్య ఉపాధ్యాయుల నేతృత్వంలో విద్యార్థులు సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, వజ్రాసనంలాంటి విభిన్న ఆసనాలను ప్రదర్శించారు. విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతను వివరించే పంచాంగ పత్రికలు పంపిణీ చేశారు. పాఠశాల ప్రాంగణం యోగా పాటలతో మార్మోగింది.

పడవల మహేష్‌కు సత్కారం

విశాలాంధ్ర-మంగళగిరి : పట్టణ టీడీపీ అధ్యక్షులుగా నియమితు లైన పడవల మహేష్‌ను శుక్రవారం మంగళగిరి పట్ట ణంలోని ఎంఎస్ఎస్ భవన్ టీడీపీ కార్యాలయంలో మంగళగిరి అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు బల్లా వెంకట రమణ కలిశారు. ఆయనను శాలువాతో సత్కరించి, పుష్పగు చ్ఛాన్ని అందజేశారు. మహేష్‌కు అభినందనలు తెలిపిన వారిలో సంఘం కోశాధికారి అల్లక నమశ్శివాయ, సలహాదారులు డాక్టర్ పసనం కోట నాగశ్యామలరావు, గౌరవాధ్య క్షులు మోతికి వీర వెంకట సత్యనారాయణ, మన్యం అచ్చయ్య, కనకం రాజారావు, దేవాంగ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

శ్రీరామమూర్తి జయంతి వేడుకలు

విశాలాంధ్ర- తెనాలి : ప్రముఖ రచయిత, నటులు, దర్శకులు, పంచాయితీ రాజ్ డిపార్ట్‌మెం ట్‌లో అసిస్టెంట్ ఇంజనీర్, సాహి తీమూర్తి రావినూతల శ్రీరామ మూర్తి 74వ జయంతి వేడుకలు శనివారం రావినూతల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతుందని పట్టణ రంగస్థల కళాకారుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గరికపాటి సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. తెనాలి బి.సి. కాలనీలోని పట్టణ రంగస్థల కళాకారుల భవనంలో ఉదయం 11 గంటలకు ప్రారంభం అవుతుందని చెప్పారు. ముఖ్య అతిథిగా జెడ్పి మాజీ సభ్యులు శాఖమూరి నారాయణ ప్రసాద్, ప్రముఖ వైద్యులు డాక్టర్ కడియాల వెంకటరమణ, గణేష్ యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి, అంగలకుదురు గ్రామ ఉపసర్పంచ్ కనగాల నాగభూషణం పాల్గొంటారని చెప్పారు.

దేశానికి రక్షణ కవచం మోదీ

విశాలాంధ్ర-మంగళగిరి : దేశ ప్రధాని నరేంద్ర మోదీ గత 11 సంవత్సరాల పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలపై బీజేపీ మంగళగిరి పట్టణ అధ్యక్షులు మునగాల నాగేశ్వరరావు పట్టణంలోని పలు ప్రాంతాలలో సమావేశాలు నిర్వ హించారు. శుక్రవారం మంగళగిరి పట్టణంలోని కూరగాయల మార్కెట్ సర్కిల్, వడ్లపూడి సెంటర్, కుప్ప రావు కాలనీ, రామాలయం సెంటర్ తదితర మంగళగిరి పట్టణంలోని పురవీధులలో సమా వేశాలు నిర్వహిం చారు. ఈ సందర్భం గా మునగాల నాగే శ్వరరావు మాట్లా డుతూ నరేంద్ర మోదీ అధికారం చేపట్టిన తర్వాత గత 11 సంవత్సరాల కాలంలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తుం దని అన్నారు. దేశానికి ఒక రక్షణ కవచంలా మోదీ రక్షణ కల్పిస్తున్నా డని ఆయన కొనియాడారు. ప్రతి ఒక్కరికి ఉచిత బియ్యం, ఎల్‌కేజీ నుంచి పదవ తరగతి వరకు ఉచిత విద్య బాలింత లకు పౌష్టిక ఆహారం అందిస్తున్నా రని ఆయన అన్నారు. ఈ సమావేశాలలో మొండి వీరబాబు, కమలా కృష్ణ, తుమ్మ శ్యాం, కటకం వెంకటేశ్వరరావు, పిల్లి నాగేశ్వరరావు, పడమటి సురేష్, కొల్లి బాబూరావు, రామ మల్లేశ్వరరావు, దొడ్డక బ్రహ్మయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

రోబోటిక్ సర్జరీలతో నూరు శాతం కచ్చితత్వం

మాస్కో వేదికపై డాక్టర్ బూసిరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రోబోటిక్ సర్జరీల ద్వారా రోగికి నూరు శాతం ఖచ్చితత్వాన్ని అందిం చవచ్చని సీనియర్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్, సాయి భాస్కర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి అన్నా రు. రానున్న కాలంలో వైద్య రంగం పురోభివృద్ధిలో రోబోటిక్‌ల పాత్ర ప్రధాన భూమిక పోషించనుందన్నా రు. రష్యా రాజధాని మాస్కోలో యూరో ఆసియన్ ఆర్థోపెడిక్ ఫోరం వేదికగా జరుగుతున్న ప్రదర్శనలో శుక్రవారం ఆయన జాయింట్ రీప్లేస్‌మెంట్‌లో రోబోటిక్ వాడకంపై మెలుకువలు, అవకాశాలు, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ తదితర అంశాలను వివరించారు. మూడు రోజులుగా జరుగుతున్న ఈ సమావేశాలకు రష్యాకు చెందిన దాదాపుగా 500 మందికి పైగా ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు హాజరయ్యారు. భారత్‌లో జరుగుతున్న మోకీలు, తుంటి మార్పిడి శస్త్ర చికిత్సలలో రోబోటిక్ పాత్ర, అనుభవాలను డాక్టర్ నరేంద్ర రెడ్డి వివరించారు.

నేడు సీబీఆర్ సంస్థ రజతోత్సవం

విశాలాంధ్ర-తెనాలి : ఈ నెల 21న చలసాని బాబు రాజేంద్రప్ర సాద్ స్థాపించిన సీబీఆర్ స్పోర్ట్స్ అకాడమీ రజిత ఉత్సవం తెనాలి హెడ్ పోస్టాఫీసులో సాయంత్రం నాలుగు గంటలకు జరుగుతుందని పోస్టల్ సూపరింటెండెంట్ ఒక ప్రక టనలో తెలిపారు. ఈ సందర్భంగా పోస్టల్ డిపార్ట్‌మెంట్ వారు పోస్టల్ స్పెషల్ కవర్ రిలీజ్ చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథిగా బి.కె. రావు ఐఆర్ఎస్, గౌరవ అతిథిగా ఆంధ్రప్రదేశ్ పోస్టు మాస్టర్ జనరల్ డివిఎస్ఆర్ మూర్తి, పోస్టల్ సూప రింటెండెంట్ శ్రీనివాస్, అతిథు లుగా వెంకటరెడ్డి (బ్రిగేడియర్, సుశీల, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్లు పాల్గొంటారని తెలి పారు. ఈ సభకు సినీ డైరెక్టర్ మా-ప్రెసిడెంట్ దిలీప్‌రాజా అధ్య క్షత వహిస్తారని చెప్పారు. తెనాలి హెడ్ పోస్టుమాస్టారు నాగేశ్వర రావు, సిబ్బంది కార్యక్ర మాన్ని నిర్వహిస్తారని, అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

యోగాను దినచర్యలో భాగం చేయాలి: జవ్వాది

విశాలాంధ్ర-మంగళగిరి : యోగాను ఒక్కరోజు మాత్రమే కాదు జీవిత కాలం ఆచరించాలని, ప్రపం చ శాంతిని కాపాడటానికి యోగా ఒక సన్మార్గమని మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర 2025లో భాగంగా శుక్రవారం మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలోని నాగార్జున హైస్కూ ల్ ప్రాంగణంలో యోగా కార్యక్రమాన్ని జవ్వాది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యోగా మన దినచర్యలో భాగంగా చేపట్టాలని ఆయన సూచిం చారు. విశాఖపట్నంలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు సారధ్యంలో ఐదు లక్షల మందితో జరిగే యోగా సాధన కార్యక్రమాన్ని జయప్రదం చేయా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగార్జున హైస్కూల్ డైరెక్టర్ జొన్నలగడ్డ రాఘ వయ్య, రంగ లత, మాదల రమేష్ బాబు, అన్నే చంద్రశేఖర్, నడపన దుర్గారావు, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై వరి విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-పెదకాకాని : మండలంలో సబ్సిడీపై వరి విత్తనాలు శు క్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి కె.రమణ కుమార్ మాట్లాడుతూ వరి విత్తనాల రకం బీపీటీ-5204 ధర 1 కేజీ రూ.43లు దానిలో కేజీకి రూ.5లు సబ్సిడీ పోతుందన్నారు. కేజీ విత్తనాలు రూ.38లకు 25 కేజీ బస్తాలలో లభిస్తుందని చెప్పారు. ఒక బస్తా రూ.950లని అన్నారు. విత్త నాలు కావలసిన రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రానికి పట్టా బుక్, ఆధార్ కార్డు తీసుకోని వెళ్లి విత్తనాలు తీసుకోవాలని సూచిం చారు. మండలం లో మొత్తం 240 క్వింటాళ్ల విత్త నాలు అందుబా టులో ఉంచామని చెప్పారు. కాకాని వ్యవసాయ అధికారి కార్యాలయంలో శుక్రవారం 100 బాగు లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె.రమణ కుమార్, కాకాని ఉప సర్పంచ్, మండల పార్టీ నాయకులు వలివీటి మురళీకృష్ణ, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

యోగాపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-పెదనంది పాడు : స్థానిక పీఏఎస్ కళాశాల విద్యార్థులు నేడు జరుగు 11వ అంతర్జాతీయ యోగాడేని పురస్కరించుకొని శుక్రవారం ప్రజలకు అవగాహన కోసం గ్రామ పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ గుర్రం వీరరాఘవయ్య, వ్యాయామ అధ్యాపకులు డాక్టర్ పాతూరి శ్రీనివాసరావు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

యోగ సదస్సుకు తరలిరండి

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో శనివారం జరగనున్న 11వ ప్రపంచ యోగ దినోత్సవ సన్నాహక సదస్సు ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరు యోగా సాధనపై దృష్టి సారించాలని కోరారు. మార్కెట్ యార్డ్ లో శనివారం జరిగే యోగ ప్రదర్శన కు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ తురక వీరాస్వామి, పార్టీ నాయకులు వడ్డవల్లి సాంబశివరావు, సర్వేశ్వరరావు, కనిగిరి శ్రీనివాసరావు, కమీషనర్ ఐ శ్రీనివాసులు, తహసీల్దార్ మధుబాబు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ డే వేడుకలు

విశాలాంధ్ర - వినుకొండ : రెవెన్యూ దేను పురస్కరించుకొని వినుకొండ తహశీల్దార్ కార్యాలయం నందు శుక్రవారం వేడుకలు నిర్వహించారు. రిటైర్డు తహశీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టరు, గ్రామ రెవెన్యూ అధికారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఎస్.సురేష్, డిప్యూటీ తహశీల్దార్, సి.హెచ్.మురళీధర రావు, కార్యాలయపు సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకులు, కాళ్ళ కృష్ణమూర్తి, రిటైర్డ్ తహశీల్దారు, పూల వెంకటేశ్వర్లు, రిటైర్డ్ తహశీల్దార్ డి.వి. శంకర రావు, రిటైర్డ్ రెవెన్యూ ఇనస్పెక్టరు అనఘా సుబ్బారావు, రిటైర్డ్ వీఆర్ఓను సన్మానించారు.

నిత్యశ్రీకి ఘన సన్మానం

విశాలాంధ్ర-మాచర్ల: ఎంసెట్ ఫలితాలలో 4500 ర్యాంక్ సాధించిన చిలమకూరి నిత్యశ్రీని మదర్ థెరిస్సా సేవా సమితి, ప్రముఖ న్యాయవాది చిలుమకూరి నాగిరెడ్డి దంపతులు సభ్యులు శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యశ్రీ ప్రముఖ వైద్యురాలుగా ఎదిగి, మదర్ థెరిసాను ఆదర్శంగా తీసుకొని ప్రజలకు సేవ చేయాలని వారు ఆకాంక్షించారు. ఎంసెట్ ఎంట్రన్స్ లో 4500 ర్యాంకు, ఈడబ్ల్యుఎస్ 401 ర్యాంక్ సాధించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిసా సేవా సమితి సభ్యులు గాదె కిరీటిరెడ్డి, అందుగుల చంద్రయ్య, మోరా భాస్కర్ రెడ్డి, చిన్నపరెడ్డి, శాంతి రెడ్డి, హెచ్ఎం విజయ కుమారి, శ్రీమతి పార్వతి, న్యాయవాది అందుగుల జోజి, విద్యావేత్త కుర్రి సాయి మార్కొండారెడ్డి, గట్ల సత్యనారాయణరెడ్డి, గుంజా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భువనేశ్వరి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-తాడేపల్లి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భార్య భువనేశ్వరి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం సాయంత్రం తాడేపల్లి టీడీపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు వెంకట్రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు వెంకటరావు కేక్ కట్ చేసి మహిళా నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు.

యోగాంధ్రాలో భాగస్వాములు కావాలి: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న యోగాంధ్ర-2025లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. లక్షలాదిమంది ప్రజల ప్రాతినిధ్యంతో ఈ కార్యక్రమం ద్వారా మన యోగా విశిష్టతను ప్రపంచానికి చాటిచెప్పాలని ఆయన ఆకాంక్షించారు. శనివారం విశాఖపట్నం వేదికగా జరగబోతున్న ఈ కార్యక్రమానికి సమాంతరంగా వినుకొండ నియోజకవర్గం, పల్నాడు జిల్లా సహా రాష్ట్రం మొత్తం ఇంటింటా యోగాసనాలు వేయాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ విశాఖసాగర తీరంలో జరిగే కార్యక్రమం ఏర్పాట్లలో నారాయణ, అచ్చెన్నాయుడు సహా మంత్రులంతా ఎంతో శ్రమిస్తున్నారని, ఈ సందర్భాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత రాష్ట్రప్రజలందరిపై ఉందన్నారు. ప్రధానిమోదీ, ముఖ్య మంత్రి చంద్రబాబుతో పాటు పవన్‌కల్యాణ్, లోకేష్ కూడా యోగాంధ్రలో పాల్గొంటున్నారని తెలిపారు. పండగ వాతావరణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవానికి అంతా సిద్ధం చేశామన్నారు. యోగా ప్రాచుర్యం పెంచడంతో పాటు విశాఖ నగర ఖ్యాతి ఇనుమడించే లా ఈ కార్యక్రమం చేపట్టడం ఆంధ్రప్రదేశ్ కే గర్వకారణమన్నారు.

పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-యడ్లపాడు : మైదవోలు పరిధిలోని సుగంధ ద్రవ్యాల పార్కులో ఉన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాముల్లో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నల్ల బర్లీ పొగాకు రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకించి ఈ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. అయితే ముందుగా యాప్‌లో రైతులు నమోదు చేసుకోవాలని, అలా నమోదైన వాటిని షెడ్యూల్ ప్రకారంగా వారి మొబైల్‌కు సమాచారం అందిస్తామన్నారు. నాణ్యత కలిగిన వాటికి క్వింటా ధర రూ.12వేలు, నాణ్యత తక్కువ ఉన్న వాటికి రూ.6వేలు చొప్పున చెల్లిస్తారన్నారు. రోజుకు 200 క్వింటాళ్ళు మాత్రమే కొనుగోలు జరుగుతుందన్నారు. అలాగే భవిష్యత్తులో పొగాకు సాగు చేయవద్దని, రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులను కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి, మార్కెట్ ఉమ్మడి గుంటూరు జిల్లా మేనేజర్ టి.నరసింహారెడ్డి, కృష్ణాజిల్లా మేనేజర్ మురళీ కిషోర్, డీసీఎంఎస్ బిజినెస్ విభాగ మేనేజర్ హరి గోపాల్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాముల మేనేజర్ బి.సురేష్, ఆర్డీవో మధులత, ఐటిసి కందుల బాలాజీ, హెచ్ఆర్ మేనేజర్ దుబాకో బయ్యర్ చెరుకూరి నాగేశ్వరావు, మండల స్థాయి అధికారులు, జనసేన, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర - వినుకొండ : పట్టణంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ దీక్షను ఉద్దేశించి సిపిఐ ఎమ్మెల్ రెడ్ స్టార్ పోలిట్ బ్యూరో నెంబర్ మనం హరి ప్రసాద్ మాట్లాడుతూ వినుకొండ పట్టణంలో సర్వే నెంబరు 212 సీలింగ్ ల్యాండ్ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనా యుడు చట్ట వ్యతిరేకంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవటం చాలా అన్యాయమని, ఇప్పటికైనా ఆ భూమిని వెంటనే ప్రభుత్వానికి సరెండర్ చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని లిబరేషన్ పార్టీ చేపడుతున్న ఈ పోరాట కార్యక్రమానికి మా మద్దతు ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ వినుకొండ నియోజకవర్గ ఇన్చార్జి బోయపాటి రామాంజనేయులు మాట్లాడుతూ నియోజకవర్గంలో బొల్లా బ్రహ్మనా యుడు వినుకొండలో కోట్లు ఖరీదు చేసే సీలింగ్ ల్యాండ్ అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవడం దుర్మార్గమైన విషయమని, ఇప్పటికైనా ప్రజలు నిజాలు తెలుసుకొని ప్రజలు ఇలాంటి పోరాటాలు చేసే లిబరేషన్ పార్టీకి మా మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు. ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్న, ప్రజా సంఘాల నాయకులు ప్రభాకర్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో పాలకవర్గాలు కార్పొరేట్ శక్తులకి కంపెనీలకి ప్రజల ఆస్తుల్ని అప్పనంగా ఒప్పుచెబుతుంటే వినుకొండ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కోట్ల రూపాయలు విలువ చేసే భూమిని చట్ట వ్యతిరేకంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటే ప్రభుత్వ అధికారులు స్థానిక శాసనసభ్యులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అందుకని ఇలాంటి ప్రజా పోరాటాలకి అందరూ మద్దతు ఇచ్చి దశలవారీ గా ఉద్యమాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి ఎస్కె ఫిరోజ్ అధ్యక్షుడు వహించగా, కార్మిక నాయకులు మునగపాటి ప్రసాద్, రైతు నాయకులు కామా వెంకటేశ్వర్లు, గుద్ది నాగేశ్వరావు, పంది సెనకష్టయ్య, హరికృష్ణ, ఓబులాపురం ఆంజనేయులు, పాల్గొన్నారు. బొల్లాపల్లి ఎస్కే మాబు మాలపాడు సిబ్బంది పార్వతీపురం గణేషన్ పాలెం అయినవోలు ప్రజలు, గ్రామాలనుంచి నిరాహార దీక్షల్లో పాల్గొన్నారు.

నీచ రాజకీయాలకు పాల్పడుతున్న జగన్



విశాలాంధ్ర-మాచర్ల : జగన్ పల్నాడు పర్యటనలో ఓ వ్యక్తి ప్రదర్శించిన 'రప్పా... రప్పా' ప్లకార్డుపై మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు తీవ్రంగా స్పందించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జగన్ పరామర్శల పేరుతో నీచ రాజకీయాలకు పాల్పడుతున్నాడన్నారు. రాష్ట్రానికి రూ.20 లక్షల కోట్లు రప్పిస్తున్న ఘనత నారా లోకేష్‌దని, అలజడులు సృష్టించి, పెట్టుబడులు రాకుండా జగన్ కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారన్నారు. 2029 ఎన్నికల తర్వాత నరికి చంపుతామంటూ ప్రదర్శించిన ప్లకార్డులో తప్పు లేదంటూ జగన్ మాట్లాడిన మాటల తీరును రాష్ట్ర ప్రజ లంతా గమనిస్తున్నారన్నారు. జగన్ ధోరణి రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందన్నారు. రాజ్యాంగ బద్ధంగా ఎదుర్కోలేక రాష్ట్ర ప్రజలను వక్ర మార్గంలో రెచ్చగొడుతున్నారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వ్యవస్థలను బెదిరిస్తున్నారన్నారు. కులాల ప్రస్తావనతో ప్రజలను విభజిస్తున్నారన్నారు. జగన్ విమర్శిస్తున్న కమ్మ కులానికి గత ప్రభుత్వంలో మంత్రి పదవి కాదు కదా, కనీసం నామినేటెడ్ పదవి కూడా కేటాయించలేదన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి అంటూ... అధికారంలోకి వచ్చిన జగన్ ఐదేళ్లలో రాష్ట్రాన్ని అంధకారంగా మార్చాడన్నారు. 175 సీట్లు ఆశించిన జగన్‌ను ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా సిగ్గు రాలేదన్నారు. నక్సలిజాన్ని, ఫ్యాక్షనిజాన్ని అణగదొక్కిన ఘనత బాహుబలి చంద్రబాబుదని అన్నారు. చంద్రబాబు జగన్ ఉడుత ఊపులను లెక్క కూడా చేయడన్నారు. ఇప్పటికైనా జగన్ ధోరణి మార్చుకోవాలని రాష్ట్ర ప్రజలంతా హెచ్చరిస్తున్నట్లు ఆయన తెలిపారు.

యోగాపై అవగాహన పెంపే లక్ష్యం

విశాలాంధ్ర- కారంపూడి: ఆరోగ్యవంతమైన జీవనశైలి కోసం ప్రజలలో యోగా పట్ల అవగాహన పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపిడివో జి.శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో యోగా కార్యక్రమంను మండలవ్యాప్తంగా 110 ప్రదేశాలలో నిర్వహిస్తున్నామన్నారు. అన్ని గ్రామాలలో ప్రజలు, అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈవోఆర్డీ కె.కిసిన్నానాయక్, స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ కె.సుబ్బారావు, వైద్య సీహెచ్‌వో మల్లయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు ఉపకరణాలు అందజేత

విశాలాంధ్ర-గురజాల: గురజాల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గ్రామీణ అంగన్ వాడి కేంద్రాలకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగార్జునసాగర్ కుడికాలువ ప్రాజెక్టు చైర్మన్ పులుకూరి కాంతారావు, టిడిపి మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ పాల్గొని పులిపాడు సెక్టార్ అంగన్ వాడి కార్యకర్తలకు విద్యుత్ స్టవ్, ప్రెషర్ కుక్కర్, 3 రకాల పాత్రలను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శరమాళ్ళ హనుమంతరావు, సూపర్వైజర్లు వి.అరుణశ్రీ, సిహెచ్.వరలక్ష్మి, కే.శ్రీలత, కే.శ్రీలక్ష్మి, అంగన్ వాడి కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు. ప్రాజెక్టు ఆధ్వర్యంలో నాయకులను దుశ్శాలువాలతో సన్మానించారు.

చౌడేశ్వరీ మాత ఉత్సవాలు

విశాలాంధ్ర-రెంటచింతల : చౌడేశ్వరీ మాత ఆలయ వార్షికోత్సవ వేడుక శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా మహిళలు' పురవీధులలో ఊరేగింపుగా వెళ్లి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. దేవతామూర్తిని ప్రత్యేకంగా అలంకరించారు. అభిషేకాలు, పూజలు చేపట్టారు. అన్నదానం ఏర్పాటు చేశారు. వేడుకల కోసం ఆలయాన్ని అందంగా తీర్చిదిద్దారు.

రెవెన్యూ దినోత్సవం

విశాలాంధ్ర-మాచర్ల: తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవ వేడుకలు ఎమ్మార్వో బి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి సంవత్సరం జూన్ 21న రెవెన్యూ దినోత్సవ వేడుకలు నిర్వహించటం ఆనవాయితీగా వస్తుందన్నారు. కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశాలతో కార్యక్రమాన్ని నిర్వహించినట్టు ఆయన పేర్కొన్నారు. అనంతరం ఉద్యోగస్తులకు నిర్వహించిన పలు క్రీడా పోటీలలో ప్రతిభా వంతులకు బహుమతులు అందజేశారు. పలువురు రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులకు సత్కరించి అభినందించారు. తహశీల్దార్ కిరణ్ కుమార్ సేవలను కొనియాడుతూ పట్టణ ప్రముఖులు సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ బత్తుల వాణి, ఆర్ఐ అనిల్ కుమార్, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

యోగాతో ఏకాగ్రత : భాష్యం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: యోగాను దైనందిన జీవితంలో భాగం చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో పాటు ఏకాగ్రత అలవడుతుందని భాష్యం విద్యా సంస్థల ఛైర్మన్‌ భాష్యం రామకృష్ణ అన్నారు. యోగాంధ్రలో భాగంగా భాష్యం విద్యాసంస్థల ఆధ్వర్యంలో యోగోత్సవ్‌ పేరిట నిర్వహిస్తున్న యోగా కార్యక్రమం శుక్రవారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు యోగాసనాల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు ఏకాగ్రత పెంపొందించుకుని చదువులో సైతం చురుకుగా ఉంటారన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడంలో యోగా ఎంతో కీలక పాత్ర వహిస్తుందన్నారు. ప్రముఖ యోగా గురువు బి.మల్లిఖార్జునరావు ప్రాణాయామ, యోగాసనాల అవశ్యకతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో వైస్‌ ఛైర్మన్‌ భాష్యం హనుమంతరావు, మేనేజింగ్‌ డైరెక్టర్‌ భాష్యం సాకేత్‌ రామ్‌ పాల్గొన్నారు.

జేశాప్‌ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా రాము, విజయ్‌

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జర్నలిస్టు స్పోర్ట్స్‌ అసోసియేషన్‌ ఆఫ్‌ ఆంధ్రప్రదేశ్‌ గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బండారు రాము, మట్టపూడి విజయ్‌ కుమార్‌లను జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం స్థానిక బృందావన్‌ గార్డెన్స్‌లోని జేశాప్‌ జిల్లా కార్యాల యంలో కమిటీ సమావేశం అనంతరం నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ఇక్కుర్తి వెంకటేష్‌, ట్రెజరర్‌గా చెవుల సచిన్‌ను, జాయింట్‌ సెక్రటరీగా క్రాంతి కుమార్‌ను, ఎగ్జిక్యూ టివ్‌ సెంబర్లుగా అనిల్‌, కట్టమళ్ళిలను ఎన్నుకు న్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్గనైజింగ్‌ సెక్రటరీ ఉదయ్‌ కుమార్‌, స్టేట్‌ ఎగ్జిక్యూటివ్‌ సెంబర్‌ రవికుమార్‌ హాజరయ్యారు. ఈ సంద ర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి విజయ్‌ మాట్లాడుతూ జిల్లాలో అసోసియేషన్‌ బలపడతానికి మరింత కృషి చేస్తామని, ఈ నెల మొదటి వారంలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రికెట్‌ టోర్నమెంట్‌ను తలదన్నేలా తన సారథ్యంలో మరొక టోర్నమెంట్‌ను భవిష్యత్తులో నిర్వహించి తీరుతామన్నారు. అందుకు స్టేట్‌ కమిటీ సహకారం కావాలని కోరారు. అధ్యక్షుడు రాము మాట్లాడుతూ జిల్లాలో క్రీడలపై ఆసక్తి ఉన్న జర్నలిస్టులకు స్పోర్ట్స్‌ మీట్స్‌ నిర్వహించి జర్నలిస్టులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పిస్తామని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం జర్నలిస్టులకు కల్పిస్తున్న సౌకర్యాలతో పాటు క్రీడాంశాలపై కూడా దృష్టి సారించాలని కోరారు.

మంగళగిరిలో మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-మంగళగిరి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని లక్ష్మీ ఆరుష్‌ హెల్త్‌ కేర్‌ ప్రైవేట్‌ లిమిటెడ్‌, మెడ్‌ స్టార్‌ హాస్పిటల్స్‌ వైద్యుల సహకారంతో మంగళగిరి పట్టణం పాత బస్టాండ్‌ సెంటర్‌ సమీపంలోని వైష్ణవి కళ్యాణ మండపంలో శుక్ర వారం పెద్దఎత్తున ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఎన్టీఆర్‌ విగ్రహానికి నివాళులర్పించి కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు సంస్థ నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. అభిమానులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్‌ను నాయకులు అందరూ కలిసి కట్‌ చేశారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు 780 మందికి వైద్య సేవలు అందజేశారు. శిబిరంలో ఇంటర్వెన్షనల్‌ కార్డియాలజిస్ట్‌ డాక్టర్‌ బి.శ్రీహరి, మెదడు, వెన్నుపూస, నరములు, కండరాలు వైద్య నిపుణులు డాక్టర్‌ బి. హేమేశ్వరరావు, పల్మనాలజిస్ట్‌ డాక్టర్‌ టి.సందీప్‌, జాయింట్‌ రిప్లేస్‌మెంట్‌ సర్జన్‌ డాక్టర్‌ సీహెచ్‌ ప్రశాంత్‌, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్‌ ఎం.నీలిమ, జనరల్‌ ఫిజిషియన్‌ డాక్టర్‌ బి.గౌతమ్‌ కృష్ణ, రేడియాలజీ వైద్య నిపుణులు డాక్టర్‌ బి.రాకేష్‌ వైద్య సేవలు అందించారు. రోగులకు అవసరమైన టూడీ ఎకో, ఈసీజీ, షుగర్‌, బీపీ, న్యూరో పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు ఇతర వైద్య పరీక్షలు ఉచితంగా చేసి మందులు పంపిణీ చేశారు. స్థానికులు, మంగళగిరి పట్టణ ప్రజలు హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్‌ ఛైర్మన్‌ నందం అబద్దయ్య మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్‌ వైద్య సేవలందించే లక్ష్యంగా లక్ష్మీ ఆరుష్‌ హెల్త్‌ కేర్‌ ప్రైవేట్‌ లిమిటెడ్‌, మెడ్‌ స్టార్‌ హాస్పిటల్స్‌ వైద్యులు చూపుతున్న ఔదార్యం మరువలేనిదని అన్నారు. గుండె పరీక్షలు చేసి అవసరమైన వారికి యాంజియో గ్రామ్‌, స్టెంట్‌లతో పాటు శస్త్రచికిత్సలు ఎన్టీఆర్‌ వైద్య సేవ, సీఎంఆర్‌ఎఫ్‌ ద్వారా ఉచితంగా చేస్తున్నారని అన్నారు. లక్ష్మీ ఆరుష్‌ హెల్త్‌ కేర్‌ ప్రైవేట్‌ లిమిటెడ్‌ సంస్థ డైరెక్టర్‌, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్‌ బి.విజయ చైతన్య, మేనేజింగ్‌ డైరె క్టర్‌ పరుచూరి సాయికుమార్‌లు మాట్లాడుతూ తమ సంస్థను 2018 సంవత్సరంలో నారా చంద్రబాబు నాయుడు సహకారంతో ప్రారంభించారన్నారు. పోతినేని శ్రీనివా సరావు, తోట పార్థసారథి, షేక్‌ జబీనా, పడవల మహేష్‌, పల్లబోతుల శ్రీనివా సరావు, కేసంనేని శ్రీఅనిత, దాసరి కృష్ణ, గోవాడ దుర్గారావు, షేక్‌ రియాజ్‌, మల్లవరపు వెంకట్‌, దారా దాసు, పినపాటి జీవన్‌, చిలువూరి మరియరోజమ్మ, వాకా మాధవ రావు, అన్నబత్తున జయలక్ష్మి, పాటి బండ్ల కృష్ణప్రసాద్‌, శంకరశెట్టి పిచ్చయ్య, కుర్రా బ్రహ్మం, గాదే పిచ్చిరెడ్డి, జొన్నాదుల బాలకృష్ణ, మర్రి ఏసుబాబు, షేక్‌ ఆరిఫ్‌, బైరుబోయిన శ్రీనివాసరావు, షేక్‌ సాధిక్‌, చావలి ఉల్లయ్య, పినబోయిన నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-మేడికొండూరు : అన్ని వ్యవస్థలలో రెవిన్యూ వ్యవస్థ ఎంతో బాధ్యతాయుతమైనదని తాడి కొండ నియోజకవర్గ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్‌ కుమార్‌ అన్నారు. మండల పరిధిలోని మేడికొండూరు తహశీల్దార్‌ కార్యాలయం వద్ద శుక్రవారం రెవెన్యూ దినోత్సవ వేడుకలు తహశీల్దార్‌ హరిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా శ్రావణ్‌ కుమార్‌ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు అక్బర్‌ కాలంలో నిజాం పరిపాలనలో కానీ భూ పరిపాలనలు మాత్రమే ఉండేవని అనంతరం రెవెన్యూ వ్యవస్థలో అనేక మార్పులు వచ్చాయన్నారు. నందమూరి తారక రామారావు కొన్ని రెవిన్యూ వ్యవస్థలో కొన్ని సంస్కరణలు తీసుకువచ్చి ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చి వారిని బాధ్యత కలిగించి వారికి జాబ్‌ చార్ట్‌ ఇచ్చి పనిచేయాలని ఒక ఆలోచన తీసుకువచ్చింది తెలుగుదేశం పార్టీ అని ఎమ్మెల్యే గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మేడికొండూరు తహశీల్దార్‌ హరిబాబు, మండల అభి వృద్ధి అధికారి డేవిడ్‌ ప్రభాకర్‌, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మలిపెద్ది రమేష్‌, పాములపాటి శివన్నారాయణ, పేరేచర్ల గ్రామ సర్పంచ్‌ దేవరకొండ రాజ్‌ కుమార్‌, అబ్దుల్‌ గని తదితరులు పాల్గొన్నారు.

నూతన ఔషధాలను కనుగొనాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక హిందూ ఫార్మసీ కళాశాలలో 'పరిశోధనలు, అభివృద్ధి' అనే అంశంపై సెమినార్‌ శుక్రవారం నిర్వహించారు. ఈ సెమినార్‌కు ఎమ్మెస్‌ఎంఈ శాఖ ప్రిన్సిపల్‌ టెక్నికల్‌ అడ్వైజర్‌ డాక్టర్‌ ఎం. శ్రీనివాస శంకర ప్రసాద్‌ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఫార్మసీ కళాశాల అధ్యాపకులు ఔషధ రంగంలో పరిశోధనలు చేసి నూతన ఔషధాలను కనుగొనాలన్నారు. కళాశాల ఛైర్మన్‌ జూపూడి రంగరాజు మాట్లాడుతూ పాము కాటుకు, కాళ్ళ తీపులకు మనం వాడే మూలిక ఔషధాలలోని క్రియాశీల రసాయనిక పదార్థాల వివరాలు తెలుసుకుని పేటెంట్‌ పొందవచ్చన్నారు. గౌరవ ఛైర్మన్‌ డాక్టర్‌ మన్నవ రాధాకృష్ణ మూర్తి మధుమేహ చికిత్సకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఔషధాల వివరాలను తెలియజేశారు. అనంతరం కళాశాల యాజమాన్యం ముఖ్య అతిథి శ్రీనివాస శంకర ప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్‌ డాక్టర్‌ ఎంవీ నాగభూషణం, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

కేఎల్‌యూలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన సదస్సు

విశాలాంధ్ర-తాడేపల్లి : మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం అందరి భాధ్యత అని గుంటూరు అడిషనల్‌ ఎస్పీ ఏటీవీ రవికుమార్‌ అన్నారు. శుక్రవారం వడ్డేశ్వరంలోని కెఎల్‌ డీమ్డ్‌ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాలు జరిగిన తరువాత కేసులు కట్టడం కంటే నేరాలు జరగకుండా నివారించడమే అత్యంత ముఖ్యమని తెలిపారు. ఈ నెల 26న మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆయా కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా కేఎల్‌ వర్సిటీలో కూడా నిర్వహించినట్లు పేర్కొన్నారు. మంచి అలవాట్లు అలవరచుకోవడం ప్రతీ విద్యార్థి కర్తవ్యమని సూచించారు. అందుకోసం ప్రతీ విద్యార్థి తమకు సహకారం అందించాలని కోరారు. ప్రతీ విద్యార్థి తమ వయస్సు గల వారు ఎవరైనా మాదక ద్రవ్యాల బారిన పడిన సందర్భంలో వారికి(ఈగల్‌) ఎలైట్‌ యాంటీ నార్కోటిక్స్‌ గ్రూఫ్‌ ఫర్‌ లా ఎన్‌ఫోర్స్‌మెంట్‌ టోల్‌ ఫ్రీ నెంబర్‌ 1972 గురించి వారికి తెలియజేయాలని కోరారు. మంగళగిరి నార్త్‌ డీఎస్పీ సీహెచ్‌ మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులందరూ మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్పలితాల గురించి అవగాహన పెంచుకుని ఇతరులకు తెలియజేయాలని కోరారు. వర్సిటీ రిజిస్ట్రార్‌ డాక్టర్‌ కె.సుబ్బారావు మాట్లాడుతూ తమ వర్సిటీలో ఎటువంటి ర్యాగింగ్‌ లేకుండా ప్రతీ విద్యార్థి ఎంతో సంతోషంగా, భద్రంగా ఉంటున్నారని తెలియజేయడానికి సంతోషిస్తున్నామన్నారు. మంగళగిరి నార్త్‌ జోన్‌ డీఎస్పీ సిహెచ్‌ మురళీ కృష్ణ, తాడేపల్లి సీఐ వీరేంద్రబాబు, కేఎల్‌ వర్సిటీ వైస్‌ చాన్సులర్‌ డాక్టర్‌ జి.పార్థసారధివర్మ, రిజిస్ట్రార్‌ డాక్టర్‌ కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF SURNAME

I, SITALAPU SRINIVASA RAO (old name) S/o. SEETHALAPU PAPARAO, Resident of Door No: 12-15-17, Kakumanu Soudha Apts, Kakumanuvari Street, Guntur, Guntur District - 522001, Andhra Pradesh. I have changed my surname as **SEETHALAPU SRINIVASARAO** (New Name) S/o. **SEETHALAPU PAPARAO.** Hereafter my surname is known as **SEETHALAPU SRINIVASARAO** (New Name) S/o. **SEETHALAPU PAPARAO.**

పని గంటల పెంపును వ్యతిరేకిద్దాం: వెలుగూరి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్‌ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోదీ మెప్పు కోసం కార్మికుల పని గంటలను ఎనిమిది నుంచి పది గంటలకు పెంచటం, మహిళలతో రాత్రిపూట కూడా పనులు చేయించుకోవచ్చుని రాష్ట్ర క్యాబినెట్‌ నిర్ణయించిందని, ఈ నిర్ణయాన్ని కార్మికులంతా ముక్తకంఠంతో తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి తెలిపారు. కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో గుంటూరు శంకర్‌ విలాస్‌ సెంటర్‌లో శుక్రవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వెలుగూరి రాధాకృష్ణమూర్తి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ, ఏఐఎఫ్‌టీయూ(న్యూ) నాయకులు కోటయ్య మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్‌ కోడ్‌లను 2020లో ఆమోదించినప్పటికీ కార్మికుల పోరాటాలతో ఇప్పటి వరకు అమలుకు నూసుకోలేదని అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట, అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాటగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. శాస్త్రీయమైన పద్ధతుల్లో 8 గంటల పని విధానం నిర్ణయించారని, దానికి భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. సంపద సృష్టికర్తలు కార్మికులు అయితే చంద్రబాబు నాయుడు మాత్రం సంపద సృష్టికర్తలు పారిశ్రామికవేత్తలని మాట్లాడుతూ చరిత్ర వక్రీకరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోయాయని, ఈ నేపథ్యంలో మహిళలకు సరైన సౌకర్యాలు, రక్షణ లేకుండా రాత్రి వేళలో పనులు చేయించుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం ఏమిటని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా చేసిన ఈ నిర్ణయాలను రాష్ట్ర కార్మిక వర్గమంతా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఔట్‌సోర్సింగ్‌ ఉద్యోగులు, స్కీం వర్కర్లు అందరికీ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్‌ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకిటి అరుణ్‌ కుమార్‌, మేడా హనుమంతరావు, ఉపాధ్యక్షులు కోట మాల్యాద్రి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు రావుల అంజిబాబు, నగర ప్రధాన కార్యదర్శులు బి.ముత్యాలరావు, కట్లకుంట శ్రీనివాసరావు, నాయకులు ఎం.సాంబశివరావు, షేక్‌ అబ్దుల్‌ సలీం, ఫణీంద్ర, షేక్‌ ఖాసీం షహీద్‌, ఆది నికల్సన్‌, దొడ్డ కోటేశ్వరరావు, సత్యనారాయణ, ఏఐఎఫ్‌టీయూ(న్యూ) నాయకులు ఉల్లిగడ్డ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గురజాల సివిల్‌ జడ్జి (సీనియర్‌ డివిజన్‌) కోర్టులో

EP 34/24 in OS 196/12

పిటీషన్‌ :

అన్నపురెడ్డి లక్ష్మీప్రసన్న మరియు వగైరా

... DHR's

AND

అన్నపురెడ్డి హరిశంకరరెడ్డి మరియు వగైరా

... JDR's

1వ JDR అడ్రస్సు : అన్నపురెడ్డి హరిశంకరరెడ్డి, తండ్రి నర్సిరెడ్డి జూలకల్లు (Po) పిడుగురాళ్ళ మండలం, పల్నాడు జిల్లా

పై నెంబరు అమలును JDR పై షెడ్యూలు ప్రాపర్టీ Hand Over చేయమని దాఖలా చేయగా శ్రీ కోర్టువారు 1వ JDRనకు నోటీసు Order వేసినారు. సదరు నోటీసు జారీ చేయు నిమిత్తము కోర్టువారు ది. 25-07-2025వ తేదీనకు వాయిదా వేసినారు. సదరు వాయిదా రోజు ఉదయం 10.30 ని॥లకు స్వయముగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసి యున్నది. లేనిచో పరోక్షమందు తీర్మానించబడును.

ఆచంట శ్రీనివాసరావు
DHR తరపు అడ్వకేట్‌
గురజాల (పోస్టు) మండలం, పల్నాడు జిల్లా
సెల్‌ : 98490 31191

23న సీపీఐ మండల మహాసభ

విశాలాంధ్ర- పెదకూరపాడు : సీపీఐ బెల్లం కొండ మండల మహాసభ ఈ నెల 23వ తేదీన మండల కేంద్రమైన బెల్లంకొండలో జరుగుతుందని, ఈ సభలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్, సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, జిల్లా ప్రజా నాట్య మండలి ప్రధాన కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ హాజరవుతున్నట్లు తెలిపారు. బెల్లంకొండ మండల పరిధిలోని సీపీఐ నాయకులు, కార్యకర్తలు సమయపాలన పాటించి హాజరవ్వాలని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు బైరాపట్నం రామకృష్ణ, పి.వెంకట్రావు, పి.శ్రీనివాసరావు, ఆర్.జానయ్య పాల్గొన్నారు.

ఓటును ఆయుధంలా వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఓటు హక్కు ధనిక, పేద తేడా లేకుండా రాజ్యాంగం ఇచ్చిందని, ఓటుని ఆయుధంలా వినియోగించుకోవాల్సిన బాధ్యత మనదేనని చిలకలూరిపేట మండలం తహశీల్దార్ సహాయ ఎన్నికల అధికారి మొహమ్మద్ హుస్సేన్ అన్నారు. చిలకలూరిపేట మండలం మురికిపూడి గ్రామంలో గల శారదాంబ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో రావు సుబ్రహ్మణ్యం అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎటువంటి ఒత్తిళ్లకు లొంగకుండా, ప్రతి ఎన్నికలో నిర్భయంగా ధనం, బహుమతులు ప్రస్తావన లేకుండా భవిష్యత్‌లో ఓటు వేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. తహశీల్దార్ మాట్లాడుతూ ఓడను నడిపే నావికుడు నిష్ణాతుడుగా ఉండాలని కోరుకున్నట్లే చట్టసభలకు పంపే సభ్యులను ఎన్నుకోవాలని అన్నారు. అవగాహన కార్యక్రమంలో రావు సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయురాలు దేవరకొండ ధనలక్ష్మి, నరేంద్ర శర్మ, బి.శంకర్, కంచరగుంట సుజాత, షేక్ షకీలా, షేక్ షమ్మీ, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

కలెక్టర్ అరుణ్‌బాబు

విశాలాంధ్ర-నరసరావుపేట : పల్నాడు జిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించే 11వ ప్రపంచ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయా లని కలెక్టర్ పి.అరుణ్ బాబు అధికారులను కోరారు. జిల్లా వ్యాప్తంగా నేడు నిర్వహించనున్న ప్రపంచ యోగా దినోత్సవాన్ని పుర స్కరించుకొని ముందస్తు ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం ఆదేశాల మేరకు గత నెల 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపె యిన్‌లో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు అందరి అధికారుల సమన్వ యంతో యోగాంధ్ర కార్యక్రమా లను చక్కగా నిర్వహించామని, అధికారులను అభినందిస్తున్నానన్నారు. నేడు జరగనున్న ప్రపంచ యోగ దినోత్సవం జిల్లాలో 5వేల ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాలలో నిర్వహించే యోగ కార్యక్రమానికి ఆ ప్రాంత సామర్ధ్యాన్ని బట్టి యోగా సనాలు వేసే వారిని మొబిలైజ్ చేసు కోవాల్సి ఉంటుందని, వారం దరికీ కూడా వెన్యూ, యోగాస నాలు నిర్వహించే సమయాన్ని ముందస్తుగానే తెలియజేయాలన్నారు. ప్రతి వెన్యూ వద్ద చక్కటి పబ్లిక్ అడ్రస్ సిస్టంను, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమం పూర్తయిన తర్వాత ఉదయం 10 గంటల లోపే ఆ కార్య క్రమం ఫోటోలు, వీడియోలను సంబంధిత యాప్ నందు సక్రమం గా అప్లోడ్ చేయడం మరువరాదన్నారు. జిల్లా స్థాయిలో ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు కార్యక్రమాలు నిర్వహిస్తారని, స్థానిక ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, ఎన్జీవో సంస్థ ప్రతినిధులు, సీనియర్ సిటిజెన్లు, విద్యార్థినీ విద్యార్థులు ప్రతి ఒక్కరూ పాల్గొనే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశాల జారీ చేశారు. మండల ప్రత్యేక అధికారులు వారివారి మండల ప్రధాన కేంద్రంలో కార్యక్రమాలను పర్యవేక్షణ నిర్వహించాలన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక 28వ డివిజన్ లో రూ.1.34కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్ర లు శుక్రవారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హౌసింగ్ బోర్డు కాలనీ "0" లైన్ లో రూ.34 లక్షలతో సీసీ డ్రైన్లు, వెంకటరమణ కాలనీ 4, 5వ లైన్ లలో రూ.50 లక్షలు, సీతమ్మ కాలనీ "0" లైన్ అడ్డరోడ్లు సిసి రోడ్లు, డ్రైనులకు రూ.50 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయటం జరిగిందని తెలిపారు. నియోజకవర్గవ్యాప్తంగా అన్ని డివిజన్లలో పనులు చేస్తున్నామన్నారు. వైసీపీ కార్పొరేటర్లు గెలిచిన చోట కూడా పక్షపాతం చూపకుండా అభివృద్ధి చేస్తున్నాము. 28వ డివిజన్‌లో ఇప్పటికే భారీ ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు తెల్లగోర్ల అప్పారావు, మదమంచి శ్రీనివాస్, మామిడి రామారావు, నల్లూరి శ్రీనివాస్, ఉండవల్లి సాంబశివరావు, రవి, పగడాల రాము, కన్నా, మాధవి రావు, రఘు మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-తుళ్లూరు : ఈ నెల 23న రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం వెలగపూడిలో సచివాలయం సమీపంలో 'సుపరిపాలన-తొలి అడుగు' 'కార్యక్రమం జరగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొననున్న నేపథ్యంలో అందుకు సంబంధించి ఏర్పాట్లను శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్ తేజతో కలసి పరిశీలించారు. ముఖ్యమంత్రి కార్యక్రమానికి సంబంధించి నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు అందించారు. సభా స్థలి ఏర్పాట్లు, బారికేటింగ్, వాహనాల పార్కింగ్, సిట్టింగ్ తదితర ఏర్పాట్లపై అధికారులతో చర్చించి సూచనలు జారీ చేశారు. తాగునీరు అందుబాటులో ఉంచాలని, పారిశుద్ధ్య ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. త్వరితగతిన ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. అధికారులందరూ తమకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఆర్డీవో శ్రీనివాసరావు, సీఆర్‌డీఏ ఈఈ శ్రీనివాసరావు, మండల తహశీల్దార్ సుజాత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగుల సమస్యలపై వినతి

విశాలాంధ్ర-తెనాలి : గ్రామ వార్డు సచివాలయ శాఖ ప్రధాన కార్యాలయంలో సచివాలయం ఉద్యోగుల సమస్యలపై ఆ శాఖ డైరెక్టర్ శివప్రసాద్‌కు వినతి పత్రం శుక్రవారం అందజేశారు. సచివాలయ ఉద్యోగుల బదిలీల కొరకు ఇచ్చిన జీవో నెంబరు 05ను సవరించి అందులో పొందుపరిచిన సొంత మండలాలలో ఉద్యోగిని నియమించరాదు అన్న నిబంధనను సవరించాలని కోరారు. సొంత మండలంలో వార్డు నుంచి మరో వార్డుకు బదిలీ చేయాలని, సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు, సీనియర్ అసిస్టెంట్ పే స్కేలు, ప్రమోషన్ ఛానల్, సర్వేల నుంచి విముక్తి ఆర్థిక అంశాల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ నియమించాలని కోరారు. కార్యక్రమంలో తెనాలి పట్టణ అధ్యక్షుడు షేక్ జానీ భాష, కార్యదర్శి ధర్మేంద్ర సాయి, ఉపాధ్యక్షులు నున్న అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మేయర్‌కు సమ్మె నోటీస్ అందజేత

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్-టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ గుంటూరు నగరపాలక సంస్థ కమిటీ ప్రధాన కార్యదర్శి రాయపూడి కోటి బాబు ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ మేయర్ కోవెలమూడి రవీంద్రకు శుక్రవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ సంయుక్త కార్యదర్శి వేపూరి రవిశంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని నగరపాలక సంస్థల్లో, పురపాలక సంఘాలలో ఇంజనీరింగ్ విభాగంలో రకరకాల విధులు నిర్వహిస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులకు జీతాలు పెంచవలసినదిగా ఎన్నోసార్లు ప్రభుత్వానికి వినతిపత్రాలు ద్వారా విన్నవించినప్పటికీ జీతాలు పెంచలేదని, మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ ఈనెల రెండున కార్మిక సంఘాలను చర్చలకు పిలిచి ఎటువంటి హామీ ఇవ్వకుండా ముఖ్యమంత్రితో మాట్లాడి చెప్తానని చర్చలు అర్థాంతంగా ముగించి వెళ్లిపోయి రోజులు గడుస్తున్నా ఇంతవరకు ప్రభుత్వం నుంచి కార్మిక సంఘాలకు చర్చలకు రమ్మని ఎటువంటి పిలుపు రాకపోవడంతో రాష్ట్రంలోని ఇంజనీరింగ్ విభాగం కార్మిక సంఘాలు ఐక్య కార్యాచరణగా(జేఏసీ) ఏర్పడి ఈ నెల 22వ తేదీ అర్ధరాత్రి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ విభాగం కార్మికులు సమ్మెలోకి వెళ్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు గాలి ఏసు బాబు, అబ్దుల్లా, శివ, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు ఇప్పించండి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్రంలోని బేడ బుడగ జంగం జాతికి ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు ఇప్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ బేడ బుడగ జంగం ఐక్యవేదిక జేఏసీ వ్యవస్థాపకులు కడమంచి శ్రీనివాసు కోరారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న బేడ బుడగ జంగం జాతికి 20 సంవత్సరాల నుంచి కుల ధృవీకరణ పత్రాలు లేక అనేక సమస్యలు ఎదుర్కొంటుందని చెప్పారు. బేడ బుడగ జంగం జాతిపై విచారణ పూర్తి చేసిన జేసీ శర్మ తన నివేదికను కూటమి ప్రభుత్వానికి అందజేయడం జరిగిందని, దానిని ప్రభుత్వం ఢిల్లీకి పంపించినప్పటికీ తమకు న్యాయం జరుగలేదన్నారు. ఎస్సీ కుల ధృవీకరణ పత్రాల సాధన కోసం రాష్ట్రంలో ఉన్న బేడ బుడగ జంగం కులం, సంఘాల వారు కలిసి జేఏసీగా ఏర్పడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ నాయకురాలు పురందేశ్వరిలు తక్షణమే స్పందించి పార్లమెంట్‌లో తమ ఫైల్‌ను పాస్ చేయించి తమకు న్యాయం చేయాలని కోరారు. తమ జాతికి ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు వచ్చే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పోరాటాలకు సిద్ధపడాలని ఆంధ్రప్రదేశ్ బేడ బుడగ జంగం ఐక్య వేదిక తీర్మానం చేయడం జరిగింది.

విలేకరులు కావలెను

విశాలాంధ్ర దినపత్రికకు కృష్ణాజిల్లాలో
దిగువ పేర్కొన్న మండలాల్లో పనిచేయుటకు
విలేకరులు కావలెను

ఇంటర్మీడియట్ చదివి తెలుగు భాషా పరిజ్ఞానం కలిగి సామాజిక, రాజకీయ అంశాలపై అవగాహన ఉన్న అభ్యర్థులు అర్హులు

పనిచేయవలసిన మండలాలు :
మచిలీపట్నం టౌన్, బాపులపాడు, కోడూరు, గూడూరు, నాగాయలంక, నందివాడ, తోట్లవల్లూరు, ఉంగుటూరు, హనుమాన్ జంక్షన్

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్ : 8074662146, 9490338489

గమనిక : ఆయా ప్రదేశాలల్లో స్థానికులై ఉండాలి

విశాలాంధ్ర జిల్లా కార్యాలయం
ఈడేపల్లి, ఆంజనేయస్వామి గుడి ఎదుట, మచిలీపట్నం

ఆర్డీఓ ఆధ్వర్యంలో రెవెన్యూ సేవలు

విశాలాంధ్ర - నందిగామ : విపత్కర సమయంలో రెవెన్యూ డిపార్ట్మెంట్ ప్రజలకు అందించే సేవలు అనిర్వచనీయమైనవని ఆర్డీవో కే బాలకృష్ణ అన్నారు శుక్రవారం రెవెన్యూ డే సందర్భంగా స్థానిక బాబు జగ్జీవన్ రామ్ భవనం నందు కేక్ కట్ చేసి రెవిన్యూ డే ను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్డీవో కే బాలకృష్ణ మాట్లాడుతూ విపత్కర సమయాలలో రెవిన్యూ అధికారుల సేవలు అనిర్వచనీయమైనవని అన్నారు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సేవలను ఎప్పటికప్పుడు నెరవేస్తున్న వ్యవస్థలో ముఖ్యమైన వ్యవస్థలలో రెవెన్యూ వ్యవస్థ ఒకటి అని అన్నారు అనంతరం రెవిన్యూ డిపార్ట్మెంట్ నందు సేవలందించి పదవి విరమణ చేసిన ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నందిగామ తహశీల్దార్ సురేష్,ఆర్డీఓ ఆఫీస్ ఏవో రామకృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు...

వెలవెలపోతున్న బస్టాండ్ మరో మూడు రోజులు ఇదే పరిస్థితి

విశాలాంధ్ర అవనిగడ్డ: అవనిగడ్డలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారి బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు విషయం తెలుసుకొని వారి వారి అవసరాలను తమకు అనుగుణంగా మలుచుకొని ప్రయాణాలు కొనసాగించడంతో అటు బస్సులు లేక బస్టాండ్ వెలవల పోతుంది అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో విశాఖపట్నంలో శనివారం ఉదయం జరగనున్న యోగా దినోత్సవ వేడుకలకు అవనిగడ్డ ఆర్టీసీ డిపో నుండి మొత్తం 62 బస్సులు గురువారం తరలి వెళ్లగా వాటిలో 36 ఆర్టీసీ బస్సులు కాగా 26 ప్రైవేటు ఎయిర్ బస్సులు తరలి వెళ్లడంతో పల్లె వెలుగు బస్సులనే ఎక్స్ప్రెస్ సూపర్ ఎక్స్ప్రెస్ లుగా నడుపుతూ ఆచార్జీలనే ప్రజలపై మోపడంతో ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు ఒకపక్క బస్సులు లేక మరోపక్క అధిక చార్జీల బాదులతో మరో రెండు రోజులు మోయాల్సిందే రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఉన్న అధికార పార్టీ వారి సమావేశాలకు ఆర్టీసీ బస్సులను ఉపయోగించడం పరిపాటిగా మారింది దీనితో ప్రజలు అవసర పడటం కూడా పరిపాటి అయిపోయింది ఒక్క డిపో నుండి 62 బస్సులు వెళ్లడం అంటే ప్రయాణికుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఒక్కసారి ఆలోచించాలి

1000 మందితో యోగా దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర - అవనిగడ్డ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం ఉదయం 6 గంటలకు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ నేతృత్వంలో 1000 మంది విద్యార్థులతో యోగా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఎం మర్యాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు . ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 11వ అంతర్జాతీయ దినోత్సవం వేడుకలు ఉదయం 6 గంటలకే ప్రారంభం అవుతుందన్నారు. విద్యార్థులతో పాటు యోగాసనా అభ్యాసకులు, నిర్వాహకులు తదితరులు పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు

బౌద్ధ స్తూపాన్ని సందర్శించిన థాయిలాండ్ దేశస్తులు

విశాలాంధ్ర - ఘంటసాల: థాయిలాండ్కు చెందిన సిలికాన్ యూనివర్సిటీ పురావస్తు శాఖ ప్రొఫెసర్ల బృందం శుక్రవారం ఘంటసాల లో వేంచేసి ఉన్న బౌద్ధ శిల్ప సంపదను పరిశీలించారు. విశ్రాంత ప్రొఫెసర్ శ్రీ చక్రపల్లి బోటమా ఆధ్వర్యంలో ప్రొఫెసర్ల బృందం సందర్శించారు. వారు మాట్లాడుతూ ఘంటసాల కి ఎంతో ప్రాచీన చరిత్ర ఉందని క్రీస్తు శకం 1,2 శతాబ్దంలో ప్రసిద్ధ వాడరేవుగా ఉండి విదేశాలతో వ్యాపారం చేసిందని కొనియాడారు. థాయిలాండ్ సువర్ణభూమి అంటారని అది ఘంటసాల బౌద్ధ క్షేత్రం చూస్తే ఆ సువర్ణ భూమి ఇక్కడ ఉందని ఆనందం వ్యక్తం చేశారు. అమరావతితో పాటు భట్టిప్రోలు, నాగార్జునసాగర్, ఘంటసాల, ఒరిస్సా, విశాఖపట్నం, లోని బౌద్ధ శిల్ప సంపదలను పరిశీలించనున్నట్లు వారు తెలిపారు.

విజయవాడలో కొత్తగా 'ఇండి రివర్' ఈవీ బైక్ షోరూం ప్రారంభం

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట : విజయవాడ సన్ సిటీ హోటల్ గ్రౌండ్ ఫ్లోర్ లో 'ఇండి రివర్' ఎలక్ట్రిక్ బైక్ షోరూం నూతనంగా ప్రారంభమైంది. ప్రారంభోత్సవం సందర్భంగా శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రివర్ ఇవి సేల్స్ జనరల్ మేనేజర్ కే వెంకట దినేష్ మాట్లాడుతూ, "ఈవి బైక్స్ విభాగంలో దేశంలో టాప్-10లో ఉన్నా మన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో పలు ప్రాంతాల్లో మా స్టోర్సను ప్రారంభిస్తున్నామని వినియోగదారుల నుండి మంచి ఆదరణ లభి స్తోంది" అని తెలిపారు. అలాగే, "ఇండియాలో ఏ ఈవి స్కూటర్లో లేనివిధంగా 55 లీటర్ల లోకబుల్ స్టోరేజ్, 43 లీటర్ల అండర్ఫీడ్ స్టోరేజ్ వంటి ప్రత్యేకతలు మా స్కూటర్లలో ఉన్నాయ న్నారు. ఇది లోకల్ బిజినెస్ అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. మంచి సేవలను అందించేందుకు షోరూమ్ ఉన్న ప్రతీ ప్రాంతంలో సర్వీస్ సెంటర్ను కూడా ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. వినియోగ దారులకు అనుకూలమైన ధరల్లో స్కూటర్లు అందుబాటులో ఉన్నాయి" అని వెల్లడించారు. అనంతరం షో రూమ్ మేనేజింగ్ డైరెక్టర్ మాలే పాటి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ 50 వేల కిలో మీటర్ల వారంటీతో ఈవి స్కూటర్ లు విక్రయిస్తున్నామని చెప్పారు. టెస్ట్ డ్రైవ్ ఇచ్చి నచ్చితేనే స్కూటర్ ను కస్టమర్లకు ఇస్తున్నామని 5 కలర్స్ అందుబాటులో ఉన్నాయని చెప్పారు. విజయవాడ ప్రజలు ఈ షో రూమ్ ను ఆదరించాలని కోరారు.

తహశీల్దార్ను సత్కరించిన టీడీపీ, జనసేన నాయకులు

విశాలాంధ్ర - పెదపారుపూడి : మండల తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన పెదపారుపూడి సాగునీటి సంఘం అధ్యక్షుడు కాగిత లక్ష్మీనారాయణ, జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పోలిశెట్టి సురేష్, మర్యాదపూర్వకంగా తన కార్యాలయంలో తహసిల్దార్ బి. శ్రీను నాయక్ ను కలిసి శాలువా, పుష్ప గుచ్ఛాలతో సత్కరించి అభినందించినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో నాయ కులు వివరించారు.

త్రిమూర్తి లైఫ్ లైన్ హాస్పిటల్ ప్రారంభం

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట : విజయవాడలో త్రిమూర్తి లైఫ్ లైన్ హాస్పిటల్ను పూర్తిస్థాయిలో ఆధునీకరించి ప్రారంభించారు. ప్రముఖ హృదయ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ పూర్ణానంద్ ఈ ఆసుపత్రిని లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆసుపత్రి ఆధునిక పరికరాలను, విభాగాలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ డి ఎల్ ఆర్ గ్రూప్ ఎండి మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మణ రాజు మాట్లాడుతూ ఇంతకు ముందు కొన్ని విభాగాలకే పరిమితమైన ఈ ఆసుపత్రిని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిగా రూపుదిద్దామనీ చెప్పారు. 24 గంటలు అత్యవసర వైద్య సేవలు అందించడానికి పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. 4 వెంటిలేటర్లతో కూడిన ఐసీయూ, కేర్ యూనిట్ తమ ఆసుపత్రి ప్రత్యేకత అని అన్నారు. గైనకాలజీ, జనరల్ సర్జరీ, యూరాలజీ, న్యూరాలజీ, డయాబెటాలజీ వంటి విభాగాలతో పాటు డయాలసిస్ యూనిట్లు కూడా ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. సామాన్యులకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించే సేవా దృక్పథంతో ఆసుపత్రి సేవలందించనున్నట్లు లక్ష్మణ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ రాజేష్ డిప్యూటీ జోనల్ మేనేజర్ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు

ఫిక్కీ ఆధ్వర్యంలో బి2బి సమావేశాలు

విశాలాంధ్ర- విజయవాడ (వన్టౌన్): యుఎఇలోని షార్జా ప్రభుత్వ షార్జా ఎయిర్పోర్ట్ ఇంటర్నేషనల్ ఫ్రీ జోన్ (సైఫ్ జోన్) సహకారంతో ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) విజయవాడలో "యుఎఇ ద్వారా అంతర్జాతీయ మార్కెట్లలో మీ వ్యాపారాన్ని విస్తరించండి" పేరిట ప్రత్యేక బి2బి సమావేశాల శ్రేణిని నిర్వహించనుంది. ఈ సమావేశాలు ఈ నెల 23, 24 తేదీలలో నోవోటెల్ విజయవాడ వరుణ్లో జరుగుతాయి. ఈ కార్యక్రమం యుఎఇకి కార్యకలాపాలను విస్తరించడం వల్ల కలిగే వ్యూహాత్మక ప్రయోజనాల గురించి, ముఖ్యంగా ఈ ప్రాంతంలోని అత్యంత శక్తివంతమైన, పెట్టుబడిదారులకు అనుకూలమైన ఫ్రీ జోన్లలో ఒకటైన సైఫ్ జోన్ ద్వారా ఆంధ్రప్రదేశ్లోని వ్యాపార సంస్థలకు అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది.

శామ్సంగ్తో కలిసి రేపటి భారతదేశాన్ని సరికొత్తగా ఆవిష్కరిస్తున్న బెంగళూరు విద్యార్థులు

విశాలాంధ్ర- గుంటూరు: శామ్సంగ్ సాల్వ్ ఫర్ టుమారో, 14-22 ఏళ్ల యువ మేధావులకు ఒక జాతీయ ఆవిష్కరణ సవాలు ద్వారా, బెంగళూరులోని క్యాంపస్లు భవిష్యత్తు మార్పు కోసం లాంచ్ప్యాడ్లుగా మారుతున్నాయి. ఏప్రిల్ 29న ప్రారంభమైన తాజా సీజన్, డిజైన్ థింకింగ్ వర్క్ షాపులు, ఓపెన్ హౌస్ ల ద్వారా దేశ వ్యాప్తంగా వేగంగా విస్తరిస్తోంది. యువతను సామాజికంగా ప్రభావితం చేసే వాస్తవ సమస్యలను గుర్తించి, తగిన టెక్ ఆధారిత పరిష్కారాలను రూపొందించడంలో శక్తివంతంగా ప్రేరేపిస్తోంది. ఈ సంవత్సరం, కార్యక్రమం మొదటి అత్యుత్తమ నాలుగు జట్లకు కోటి రూపాయల నజరానాతో పాటు ప్రోటోటైప్ అభివృద్ధికి అవసరమైన అన్ని మద్దతులను అందిస్తోంది. ఇందులో శామ్సంగ్ నాయకులు, ఐఐటి ఢిల్లీ ప్రొఫెసర్లు వంటి నిపుణుల నుంచి దిశానిర్దేశం, అలాగే కీలక పెట్టుబడిదారులతో అనుసంధాన అవకాశాలు కూడా ఉన్నాయి. తద్వారా యువ ఆవిష్కర్తలు తమ ఆలోచనలను వాస్తవ రూపంలోకి మార్చుకునే అవకాశాన్ని పొందుతున్నారు.

ఘనంగా ఘంటసాలలో రెవెన్యూ దినోత్సవం

విశాలాంధ్ర- ఘంటసాల: మండల కేంద్రమైన ఘంటసాల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో రెవెన్యూ దినోత్సవం డిప్యూటీ తహసీల్దార్ కనకదుర్గ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు వేమూరి రజిని కుమారి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ గ్రామాలలో రెవెన్యూ సేవలు అభినందనీయమని రెవెన్యూ అధికారులు కూడా ప్రతి ఒక్కరికి జవాబుదారీగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు .తెదేపా మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు కృష్ణ మిల్క్ యూనియన్ డైరెక్టర్ వేమూరి సాయివెంకటరమణ, జిల్లా ఆదర్శ రైతు అయినపూడి విజయ్ కుమార్, జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ తదితరులు పాల్గొని విశ్రాంతి వీఆర్ఏలను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.

యోగాంధ్ర కార్యక్రమంలో 'మాక్సివిజన్'

విశాలాంధ్ర- విజయవాడ లబ్బీపేట : యోగా స్ట్రీట్లో జిల్లా అధికార యంత్రాంగం, విజయ వాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నవారికి, చూడటానికి వచ్చినవారికి ప్రముఖ సూపర్ స్పెషాలిటీ కంటి వైద్యఆసుపత్రి 'మాక్సివిజన్' రాగి జావ, మంచి నీరు పంపిణీ చేశారు. ఈ మాక్సివిజన్ ఏపీ క్లస్టర్ మేనేజర్ కోటేశ్వరరావు మాట్లా డుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, యోగాసనాల సాధన ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుం దన్నారు. నగరాలలోనే కాకుండా మారుమూల గ్రామాలలో సైతం కంటికి ఇబ్బందులను ఎదు ర్కొనేవారికి సేవలు అందిస్తూ మా సంస్థ ద్వారా నమ్మకమైన అందుబాటు ధరలలో అత్యాధునిక విధానంలో వైద్యసేవలు అందిస్తూ భరోసా కల్పిస్తున్నామన్నారు. ఈ వైద్యసేవలు ఆరోగ్య శ్రీ, తదితర కార్డుల ద్వారా కూడా అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో

చంద్రశేఖర్ మునిసిపల్ కమీషనర్, మాక్సివిజన్ ఏపీ క్లస్టర్ మేనేజర్ కోటే శ్వరరావు, సీనియర్. మార్కెటింగ్ మేనేజర్ భీమ,ఏపీ అకౌంట్స్ మేనేజర్ రాధా కృష్ణ, మునేశ్వర్, రామాంజి, ప్రియాంక, రాజేశ్వరి, సునీల్, రాకేష్, నాగేశ్వ రావు, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.